ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com





# సుపరిపాలనకు ఏడాది

## నేడే తల్లికి వందనం ప్రారంభం

- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

### పేదల సేవలో...

- రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
- దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం
- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ
- 'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు
- పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

### యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు


- రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ
- మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు

### రైతుకోసం

- పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి
- 90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్
- జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

### సామాజిక సంక్షేమం

- బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం
- 30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం




# సుపరిపాలనలో తొలి అడుగు

4.1


### ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

- రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం
- జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు
- మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం
- బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్
- విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్
- కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్
- కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్
- విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ

### సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, TCS, ArcelorMittal, NVIDIA, LG, Reliance, XLRI, Bharat Electronics, DAIKIN, HCL, NTPC, TATA POWER, SUZLON, LuLu

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."




Published from Ananthapuramu RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



పల్లకీలో మోహినీ అవతారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు లోపలి పేజీలో

అనంతపురము ANANTHAPURAMU | సంపుటి:02 Vol.No.02 | సంచిక:261 Issue No.261 | గురువారం Thursday | జూన్ 12, 2025 12 June 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ Editor: K.Purushothamakumar | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana





# ఎవడీ బ్రోకర్ భార్గవ్...?

బిల్డింగ్ ప్లాన్ కావాలంటే బ్రోకర్లు ఉండాలా..
బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ,ప్లానింగ్ సెక్రటరీ లు ఉండేదెందుకు...
ప్రభుత్వ కార్యకలాపాల్లో బ్రోకర్ల పాత్రమేటీ...
కోట్లు దోచుకున్న నాటి అవినీతి ప్రసాద్ లదే హవ్వా కొనసాగుతుందా..
ఆదివారం వస్తే చేపలు పీతలు అందుకునే అమ్మగారు ఎవరూ..?
అందించిన బ్రోకరెవరూ?
మాంసం కోసం ముష్టి గాళ్లను ప్రోత్సహించే ఆ ఉన్నాతాధికారి ఎవరూ...
ఊడిగం చేసినందుకు ఊరంతా దోచిపెడతారా...
విజిలెన్స్ నివేదికలున్నా విశేష అధికారులిచ్చింది అందుకేనా...
ఈ మోసగాళ్ల అవినీతి లో ఆమె వాటా ఎంత...?
అత్యున్నత స్థాయి లో ఉన్నా ఇంత అన్యాయం వేస్తారా..
బెజవాడ పశ్చిమ లో ఆ కిల్లి గాడికి ఈ లొల్లి గాడి ఉంటే చాలా...
అవినీతి ఉందంటే ఆ వాయిస్ తో అసత్య ప్రచారం చేయిస్తారా..
ఈ బ్రోకర్ ఆ బ్రోకర్లు భవనాలకు అనుమతులు ఇస్తారా...
జగనన్న జమానాలో జరిగింది ఇప్పుడు కూడా జరుగుతుంటే...
ఈ బ్రోకర్లంతా జగన్మోహనుడి పేరు తోనే జేబులు నింపుకున్నారు గా...
43 డివిజన్ ఐరన్ యార్డ్ షెడ్ కు బ్రోకర్ బేరాలు చేశాడా...లేదా...
చర్చి సెంటర్ టీ స్టాల్ వద్ద వీడి ఆటలు సాగక పోతే...
సిగ్గులేని రాతలు నిస్సిగ్గుగా రాయిస్తారా...
వాడి కింద నలిపే తెలిసి అందరి మీద అసత్య ప్రచారాలు చేస్తారా...
ఈ బ్రోకర్ గాళ్ల పై నిఘా పెడితే పట్టణ ప్రణాళిక విభాగం ప్రక్షాళన అవుతుందేమో...
బాసటగా నిలుస్తున్న బాపతి కి తెలియదా...తెలిసి కూడా..
సైకిల్ జమానాలో ఫ్యాన్ జోరు తగ్గక పోయేనే...
ఆ బోస్ ప్రాణాలిస్తే ..ఈ బోస్ ప్లాన్ లిస్తూ పబ్బం గడుపుకుంటుంటే..
గుమ్మనంగా ఉన్నాగుంటూరు కారం...
ముఖ్యమంత్రి గారు ఈ మున్సిపాలిటీ మురికి ని కడిగెయ్యలేరా...

ఏమిటా మురికి...ఎవరా బ్రోకర్లు...
ఏమిటా దోపిడీ...


(రామమోహన్ రెడ్డి)

నవ్విపోదురుగాక నాకేల సిగ్గు అన్న చందాన ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటూ కూడా అది సరిపోక అడ్డదారిలో గడ్డి తినడానికి సిద్ధపడుతున్న వైనాన్ని చూస్తుంటే సిగ్గుతో తలదించుకోవాలి. దీనికి తోడు ఈ అధికారులు తమ అవినీతి కార్యక లాపాలకోసం ఏకంగా బ్రోకర్ లను నియమించుకుని వారి ద్వారా అడ్డదారిలో దోచుకుని దాచుకుని తినడానికి సిద్ధపడ్డ సంఘటన

మిగతా 2లో



# సూపర్ సిక్స్ హామీల్లో మరో ముఖ్య పథకానికి గ్రీన్ సిగ్నల్



ప్రతి విద్యార్థి తల్లికి కానుకగా 'తల్లికి వందనం'
67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు
తల్లుల ఖాతాల్లో రేపే రూ.8,745 కోట్లు జమ
పథకం అమలుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎన్నికల హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథ కం తల్లికి వందనం అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బుధవారం సచివాలయంలో పథకం అమలు, విధివిధానాలపై సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్, పయ్యావుల కేశవ్, అధికారులతో సచివాలయంలో సమీక్షిం చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపే తల్లులకు కానుకగా పథకాన్ని అమలు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. అర్హులైన విద్యార్థుల ప్రతి తల్లి ఖాతాలో తల్లికి వందనం నిధులను జమ చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని గతంలోనే సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీనికి అనుగుణంగా తల్లికి వందనం పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.సమీక్షలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడు తూ....అర్హులైన విద్యార్థులను ఇప్పటికే గుర్తించామని అన్నారు. పథకాన్ని ఎలా అమలు చేయబోతున్నామనే విషయాన్ని సమీక్షలో వివరించారు. ఇక పథకం అమలుకు అవసరమైన నిధుల లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో.. 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద రేపు నగదును ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయ నుంది. ఇందుకు అనుగుణంగా రూ.8,745 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గుర్తించిన విద్యార్థులతో పాటు.. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. వీరికి సంబంధించిన వివరాలు అందగానే తల్లుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఇవాళే జీవో విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పథకం అమల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాంకేతిక కారణాలతో జాబితాలో పేరు లేకపోతే దరఖాస్తు చేసుకున్న వెంటనే పథకం వర్తింపజేస్తామని సీఎం అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం...తాజాగా తల్లికి వందనం పథకం అమలుకు పచ్చజెండా ఊపింది.



# కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి



# యోగాపై విస్తృత ప్రచారం ఐ ఎమ్ పి సి సి బాధ్యత : ఎ డి జి రాజిందర్ చౌదరి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అంతర్జాతీయ యోగా దినోత్సవం (IDY-2025) లో భాగంగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పి ఐ బి) ఆధ్వర్యంలో విజయవాడ లోని సి జి ఒ కాంప్లెక్స్‌లో అంతర్జా తీయ యోగా దినోత్సవ అవగాహన, ప్రచార కార్యక్రమం జరిగింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) మరియు ప్రాంతీయ జాతీయ గణాంకాల కార్యాల యం సహకారంతో జరిగిన యోగా ప్రచార కార్యక్రమంలో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పి ఐ బి ఎ డి జి రాజిందర్ చౌదరి మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా సాధన మానసిక ప్రశాంతత మరియు ఆత్మస్థైర్యం పెంచడంలో దోహదం చేస్తుందని అన్నారు. అంతకుముందు యోగా ప్రచార కార్యక్రమానికి ముందు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు మరియు విభాగాలతో కూడిన ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డి నేషన్ కమిటీ (ఐ ఎమ్ పి సి సి) సమావేశానికి ఎ డి జి రాజిందర్ చౌదరి అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాలు యోగా సంగం పోర్టల్‌ను ఉపయోగించి అంతర్జాతీయ యోగా దినోత్సవానికి నమోదు చేసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఈనెల 13వ తేదీన ఉదయం 6.30 గంటలకు ఆల్ ఇండియా రేడియో (ఎ ఐ ఆర్ ) కార్యాలయ సముదా యంలో కూడా యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు వారి వారి సోషల్ మీడియా మాధ్యమాలు , ప్రజా సంబంధాల విభాగాల ద్వారా IDY -2025 కార్యకలాపాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు .

మిగతా 2లో

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికా రులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధి కారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ఆయన ఈ అంశాలపై ఎయిర్ పోర్టు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్య మంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్,

మిగతా 2లో

పొగాకుకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి
తక్షణమే పొగాకు రైతులను ఆదుకోవాలి
పంటల కొనుగోలుకు శ్రీకారం చుట్టాలి
లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం
కూటమి పాలనలో మళ్లీ తిరోగమనంలో వ్యవసాయం
దిక్కుతోచని స్థితిలో రైతన్నలు
పొదిలి పొగాకు బోర్డు వద్ద వైయస్ జగన్



# వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపాలి

ప్రజాభూమి ప్రతినిధి,పొదిలి:

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగం తిరోగమనంలో కొనసాగుతోం దని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షు డు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్షేపించారు. చంద్ర బాబు సీఎం కావడంతో మళ్లీ రైతుల ఆత్మహత్యలు మొదలయ్యాయన్న ఆయన, ప్రకాశం జిల్లాలో ఇద్దరు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పొగాకు రైతులను ఆదుకోవాలని, వారికి గిట్టుబాటు ధర వచ్చేలా, మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే పంటల కొనుగోలుకు శ్రీకారం చుట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ప్రకాశం జిల్లా పొదిలి పొగాకు బోర్డు వద్ద మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ హెచ్చరించారు. రాష్ట్రంలో ఈ రోజు రైతులు పడుతున్న అవస్థలు ఎలా ఉన్నాయంటే.. రైతులను ప్రభుత్వం పట్టించు కు నే పరిస్థితి లేదు. దీంతో రైతులు ఆత్మహత్య చేసుకుంటు న్నారు. ఈ సీజన్ లోనే ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు. పరుచూరులో ఒక రైతు, గడిచిన శుక్రవారం కొండేపిలో మరో రైతు ఆత్మహత్య చేసుకున్నారు. కనీస మద్దతు ధర లేదు:రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టు బాటు ధర లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా, కనీస మద్దతు ధర కంటే రూ.300 తక్కువ రైతులకు చెల్లించారు. వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, పెసలు, రాగులు, మొక్కజొన్న,

మిగతా 2లో

## యోగాపై విస్తృత ప్రచారం ఐ ఎమ్ పి సి సి బాధ్యత : ఎ డి జి రాజిందర్ చౌదరి

మొదటిపేజీ తరువాయి

పి ఐ బి , సి బి సి, దూర దర్శన్ (డిడి ), ఆల్ ఇండియా రేడియో (ఎ ఐ ఆర్ ) రైల్వే, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కె వి ఐ సి), & బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బి ఐ ఎస్) మొదలైన ప్రభుత్వ



సంస్థల ప్రతినిధులు ఐ ఎమ్ పి సి సి సమావేశం మరియు యోగా కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## BTS ఆర్మీ తిరిగి వచ్చేసింది.. సైనిక సేవను పూర్తి చేసుకున్న V, RM..



ఫేమస్ బీటీఎస్ ఆర్మీ గ్రూప్ సభ్యులు RM, V ఇద్దరు తమ సైనిక సేవను పూర్తి చేసుకున్నారు. జూన్ 10న వీరిద్దరు తమ సైనిక సేవను కంప్లీట్ చేసుకుని తిరిగి ఇంటికి చేరుకున్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా BTS ఆర్మీ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. సోషల్ మీడి యాలో RM, V ఇద్దరికి సంబంధించిన వీడి యోస్, ఫోటోస్ తెగ షేర్ చేస్తూ తమ సంతో షాన్ని తెలియజేస్తున్నారు. BTS ఆర్మీకి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా వీరికి మహిళా అభిమానులు అధికంగా ఉన్నారు. అయితే దక్షిణ కొరియాలో జన్మించిన ప్రతి ఒక్కరూ సైన్యంలో పనిచేయాలనే ఒక చట్టం ఉంది. ఇందులో భాగంగా BTS గ్రూపులోని 7గురు సభ్యులలో కొందరు ఇప్పటికే సైనిక శిక్షణ కంప్లీట్ చేసుకున్నారు. ఇక ఇప్పుడు 2023లో ఆర్మీ సేవలోకి ఉన్న RM, V ఇద్దరూ ఇప్పుడు తమ సైనిక సేవను పూర్తి చేసుకుని ఇంటికి వచ్చేశారు.సాధారణంగా దక్షిణ కొరియాలో జన్మించిన 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుషులు 18-21 నెలలు సైన్యంలో పనిచేయాలనే నిబంధన ఉంది. ఇందులో మహిళలకు మినహాయింపు ఉంది. ఈ క్రమంలోనే RM, V ఇద్దరూ 2023లో ఆర్మీలో చేరి తమ దేశానికి సేవ చేశారు. ఇక ఇప్పుడు సైనిక సేవ పూర్తి చేసుకుని ఇంటికి వెళ్తుండగా, సాక్సోఫోన్ చేతిలోకి తీసుకున్న RM, అందంగా సంగీతం వాయిస్తూ అభిమానులను ఉత్సాహపరిచాడు. ఇక ఎప్పటిలాగే V మరోసారి అందమైన చిరునవ్వుతో మెస్మరైజ్ చేశాడు. ఇద్దరికి అభిమానులు సోషల్ మీడియా వేదికగా స్వాగతం పలుకుతూ తమ సంతోషాన్ని తెలియజేశారు.

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఫాలోయింగ్ ఉన్న బ్యాండ్ BTS. మొదట్లో కె పాప్ గ్రూప్ పేరుతో సింపుల్ గా ప్రారంభమైన ఈ గ్రూప్.. 2013లో మొదటి ఆల్బమ్ నో మోర్ డ్రీమ్ తోనే విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. అతికొద్ది కాలంలోనే ఈ గ్రూపుకు భారీగా ఫాలోవర్స్ వచ్చేశారు. BTS ఆర్మీలో ఇప్పటికే జిన్ ఆర్మీ సేవను పూర్తి చేశారు. జూన్ 12, 2024న తన సర్వీసును ముగించారు.

ఆ తర్వాత కొద్దికాలానికే జంగ్ హోసియోక్ (జె-హోప్) తన సర్వీస్‌ను అక్టోబర్ 17, 2024న ముగించాడు. ఇక జిమిన్ సైతం జూన్ 11న తన సైనిక సేవను పూర్తి చేశాడు. ఇక సుగా జూన్ 21న బయటకు రానున్నారు. ఈ ఏడాది జూన్ చివరి నాటికి బీటీఎస్ ఆర్మీలోని ఏడుగురు సభ్యులు తిరిగి కలవనున్నారు.

## కృష్ణమ్మ ఒడిలో యోగా సవ్వడి

**- చిరుజల్లుల నడుమ యోగాతో తడిసి ముద్దయిన నదీ తీరం**
**- వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డు**
**- మెగా ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన యోగా ప్రియులు**
**- జిల్లా కలెక్టర్ లక్ష్మీశపై వెల్లువెత్తిన ప్రశంసలు**
**- వినూత్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ముందుంటోందని అభినందనలు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

బుధవారం తొలి జాము నుంచి చిరు జల్లుల సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులతో పాటు నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై 2000 మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్నంగా పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటిం చారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు.కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు: న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్‌ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు.విజయవాడ ప్రజలు చైతన్యవంతులు: ఎంపీ కేశినేని శివనాథ్‌విజయవాడ నగర ప్రజలు ఎంతో చైతన్యవం తులని.. అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. యోగా ప్రతిఒక్కరి జీవితాల్లో యోగా భాగం కావాలని ఎంపీ పిలుపునిచ్చారు.ఐక్యతకు, సమష్టి కృషికి ప్రతీక ప్రపంచ రికార్డు: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర-2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. యోగాచరణను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా జీవితాంతం యోగాను అనుసరించడం వల్ల ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామ న్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు.



యోగాంధ్రలో అగ్రస్థానంలో ఎన్‌టీఆర్ జిల్లా: జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనాయోగాంధ్రలో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లా వివిధ వర్గాల ప్రజలకు యోగాపై అవగాహన కల్పించి, చైతన్యవంతులు చేయడంలో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలుస్తోందని, ప్రభుత్వం నుంచి ప్రశంసలు అందుకుంటోందని జీఏడీ-పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా అన్నారు. వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా థీమ్‌ను ఎంపిక చేసుకొని కృష్ణా తీరంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమం ప్రపంచ రికార్డు సాధించినందుకు గర్వపడుతున్నట్లు, ఇందుకు కారణమైన జిల్లా యంత్రాంగాన్ని, పాల్గొన్న ఔత్సాహికులకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. మే 21 నుంచి నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా వినూత్న కార్యక్ర మాల నిర్వహణలో ముందున్న జిల్లా ఇప్పుడు సాధించిన ప్రపంచరికార్డు అందరికీ స్ఫూర్తిదాయ కంగా నిలుస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిత్యం వివిధ వర్గాల ప్రజలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. యోగాసనాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని.. టీమ్ ఎన్‌టీఆర్ స్ఫూర్తితో ప్రపంచ రికార్డు సాధించడం సంతోషాన్నిచ్చిందని, ఈ ప్రపంచ రికార్డు జిల్లా అధికారులు, యోగా ఔత్సాహికులు ప్రతిఒక్కరికీ దక్కినట్లు తాను భావిస్తున్నా న్నారు. ఇదే స్ఫూర్తితో యోగాలో జిల్లాలో అగ్రగామిగా నిలపడంలో లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు. రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తు న్నా ఔత్సాహికులు పెద్దఎత్తున తరలిరావడం ఆనందం కలిగిస్తోందన్నారు. కృష్ణమ్మ ఒడిలో దుర్గమ్మ పాదాల చెంత భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన యోగాసనాలకు పట్టం కట్టడం జీవితంలో మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయ వాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ) సీఈవో తరుణ్ కాకాని, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్ర శేఖర్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామ ల్లేహి, డా. రత్నప్రియదర్శిని, జిల్లా అధికారులు డా. ఎం.సుహాసిని, ఎ.శిల్ప, జి.జ్యోతి, డా. జె.సుమన్, పి.లావణ్య కుమారి, ఏఎన్‌వీ నాంచార రావు, ఎ.రాము, వి.పెద్దిబాబు, తహసీల్దార్లు ఇంతియాజ్ పాషా, రోహిణి దేవి, సుగుణ కుమారి, సూర్యా రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహి కులు పాల్గొన్నారు. ఎస్డీఆర్‌ఎఫ్, ఈషా ఫౌండేషన్, ఏపీటీడీ సీ, అమరావతి యోగా అండ్ ఏరోబిక్ అసోసియేషన్, టూరి జం తదితర విభాగాలు ఏర్పాట్లను సమన్వయపరిచాయి

## వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపాలి

మొదటిపేజీ తరువాయి

కోకో, వేరుశనగ, చీనీ, పొగాకు ఇలా.. ఏ పంట తీసుకున్నా రైతన్నకు రాష్ట్రంలో గిట్టుబాటు ధర రాని పరిస్థితి కనిపిస్తోంది. అదే ఏడాది క్రితం వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు, రైతు రాజ్యంగా రాష్ట్రంలో పరిపాలన సాగించినప్పుడు, రైతు పరిస్థితి ఎలా ఉండేది? ఒక్క సంవత్సరంలో అది ఏ విధంగా దిగజారింది అని చెప్పడానికి నిదర్శనం జిల్లాలో జరిగిన రైతుల ఆత్మహత్యలు. రైతు భరోసా లేదు:గత వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కింద ఇచ్చిన పెట్టుబడి సాయం చంద్రబాబుగారు వచ్చిన తర్వాత ఆగిపోయింది. ఈ పెద్దమనిషి చంద్రబాబు, మోదీ గారు ఇచ్చే రూ.6 వేలు కాకుండా, మరో రూ.20 వేలు ఇస్తానని చెప్పి, గత ఏడాది మొత్తం ఎగరగొట్టాడు. ఈ ఏడాది మోదీ గారు ఇవ్వాల్సిన రూ.6 వేలు ఇచ్చేసినా, చంద్రబాబు ఇవ్వాల్సింది మాత్రం ఎగరగొట్టే పరిస్థితి కనిపిస్తోంది. అంత దుర్భర పరిస్థితుల మధ్య రాష్ట్రంలో వ్యవసాయం సాగుతోంది.ఉచిత పంటల బీమా. ఇన్‌పుట్ సబ్సిడీకి మంగళం:

గత వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో ఏ సీజన్లో జరిగిన నష్టాన్ని ఆ సీజన్ ముగిసే నాటికి ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చే సాంప్రదాయం ఉండేది. ఈరోజు ఆ ప్రక్రియను గాలికి వదిలేసిన పరిస్థితుల మధ్య వ్యవసాయం జరుగుతోంది. రైతులు ఎలా నష్టపోయినా, ప్రభుత్వ సాయం మాత్రం అందడం లేదు. అదే గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పంట వేసిన తర్వాత, పంట నష్టపోతామన్న భయం రైతులకు లేకుండా, ప్రతి పంటకు ఉచిత పంటల బీమా అమలు చేశాం.

ప్రతి ఎకరాను ఈ-క్రాప్ చేసి, ఆర్బీకేల ద్వారా ఉచిత పంటల బీమా అమలు చేస్తే, చంద్రబాబు ప్రభుత్వం ఆ ఉచిత పంటల బీమా పథకాన్ని ఎత్తివేసిన పరిస్థితి కనిపిస్తోంది. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కీలకంగా అమలు చేసిన పంటల ఈ-క్రాప్ వ్యవస్థను పూర్తిగా నీరుగార్చారు. దళారులు లేకుండా పంటలు కొనుగోలు చేసే ఆర్బీకే వ్యవస్థను కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం నీరుగార్చిన పరిస్థితి కనిపిస్తోంది.

పొగాకు రైతుకు స్వర్ణయుగం:నాడు 2019లో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాట య్యాక రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మొట్టమొదటిసారిగా 2020లో పొగాకు వేలం (ఆక్షన్) ప్రక్రియలోకి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపింది. అలా మార్కెట్‌లో పోటీ పెంచి, ఏకంగా రూ.140 కోట్లు ఖర్చు చేసి కార్టల్‌ను బ్రేక్ చేసి రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేలా చూశాం. అదే ఈరోజు రై తు సంక్షేమం గురించి ఆలోచించే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ఇక నైనా రైతుల సమస్యలపై స్పందించాలి. వెంటనే పంటల కొను గోలుకు శ్రీకారం చుట్టాలి. ఆ దిశలో మార్క్‌ఫెడ్‌ను రం గంలోకి దింపి, పోటీతత్వం పెంచి ప్రతి రైతుకు కనీసం యావ రేజ్ ప్రైజ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కచ్చితంగా ఆందోళనలు ఇంకా ఉధృతం చేస్తామని వైయస్ జగన్ హెచ్చరించారు.

## ఎవడీ ఈబ్రోకర్ భార్గవ్...?

మొదటిపేజీ తరువాయి

చోటుచేసుకోవడం దారుణం.ఇలాంటి దిగజారుడు అధికారులు బెజవాడ కార్పోరేషన్ లో ఉండటం ఈ కార్పొరేషన్ ప్రజలు చేసుకున్న దురదృష్టంగా భావించాలి. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా నిర్మాణాలు కూడా అంతే వేగంగా నిర్మితమవుతున్నాయి.అయితే ఈ నిర్మాణ దారులంతా కార్పొరేషన్ కు కనీస రుసుము చెల్లించలేని కటిక దరిద్రులు కాదనేది జగమెరిగిన సత్యం.అయినా అవినీతి అధికారులు తమ జేబులు నింపుకోవడానికి నిస్సిగ్గుగా బ్రోకర్లను నియమించుకుని వారి ద్వారా లంచాల కోసం బిల్డింగ్ అనుమతుల విషయంలో అడ్డగోలు తనానికి పాల్పడుతూ పాడుపనులు చేయడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. ఇలా అవతారమెత్తిన వాడే బ్రోకర్ భార్గవ్.విజయ వాడ పశ్చిమ నియోజకవర్గ స్థాయిలో ఈ బిల్డింగ్ బ్రోకర్ భార్గవ్ గతంలో ఇక్కడ టిపిఓ గా పనిచేసిన ఓ అవినీతి తిమింగలం గంధం ప్రసాద్ దగ్గర చేరి నీకింత నాకింత అనే విధానం లో కోట్ల రూపాయలు దోచుకుని దాచుకుని జీతం మంజూరు చేయించుకోలేని అవినీతి అధికారిగా ఉద్యోగ విరమణ పొందిన ఇంకా ఆ తప్పుడు అధికారి అవినీతి పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆ తప్పుడు అధికారి గంధం ప్రసాద్ అవినీతి లీలలు వెనుక ఒక ఉన్నాతాధికారి కూడా వెనుక ఉండి ప్రతి రోజు ఆ ఉన్నాతాధికారి ఇంటికి ఈ బ్రోకర్ భార్గవ్ గాడి చేత మామూళ్ల తో పాటు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి అలాగే గత సిటీ ప్లానర్ ప్రసాద్ అండదండలతో చేసిన అవినీతి అంతా ఇంతా కాదు.ప్రభుత్వాలు మారినా ఈ బ్రోకర్ల పాపాలు పండక పోయాయి.గతంలో ఈ బ్రోకర్ భవానిపురం ఐరన్ యర్డ్స్ కట్టడాల విషయంలో చర్చి సెంటర్ టీ స్టాల్ వద్ద బేర సారాలు ఆడి కవ్వింపు చర్యల కు పాల్పడిన వీడి పప్పులు ఉడకలేదు.దీంతో కేవలం అవినీతి, దోపిడీ,దండుకోడానికే ఒక జర్నలిస్టు గా అవతార మెత్తి యర్నలిస్టుగా మారి కొన్ని రోజులు రాజకీయ నాయకుడిగా అవతార మెత్తి నకిలీలతో ముఠా గా ఏర్పాటు చేసుకున్న కిల్లి గాడితో వెకిలి రాతలు రాయించి పరోక్షంగా పరువు తక్కువ పనులకు పాల్పడ్డారు.

ఈ బ్రోకర్ భార్గవ్. ప్రభుత్వమే నాటి టిపిఓ కు జీతం కూడా ఇవ్వకుండా విజిలెన్స్ విచారణ ఉంటే ఈ కిల్లిగాడు అతనోక సత్యవంతుడని వెకిలి రాతలు రాసి మానసిక ఆనందం పొందడం వీరి అలవాటుగా చేసుకుని నీచమైన సంస్కృతి కి తెగబడ్డారు.ఇదంతా నాడు వీరికి వంత పాడి బాసటగా నిలిచిన కార్పొరేటర్ కు బాగా తెలుసు.దుకంటే నాటి గంధం ప్రసాద్ నాటి నేటి బ్రోకర్ భార్గవ్ అవినీతిలో వాటాలున్నాయి కాబట్టి. ఇలా జరుగుతున్న నేపథ్యంలో అదే బ్రోకర్ భార్గవ్ వన్ టౌన్ ఏరియా చలమరాజు వారి వీధి స్ట్రీట్ డోర్ నెంబర్ 11-32-34,వట్టూరి వీధి, మార్వాడి గుడి ప్రక్కన ,దలవాయి సుబ్బయ్య స్కూల్ ప్రక్కన నిర్మాణం లో ఉన్న బిల్డింగ్ ల చిత్రాలు చూస్తే ఈ బ్రోకర్ భార్గవ్ సంబంధిత అధికారి నీతి మాటలు అట్లే అర్థమవుతాయి.<

నాటి నేతాజీ ప్రజల కోసం ప్రాణాలిస్తే నేటి నేతాజీ బ్రోకర్ ల కోసం ప్లానులిస్తూ చూస్తూ ఉన్నాడు.అదేమిటి అంటే మూడు ఫ్లోర్ లకు మూడు కన్నాలు వేశాము..ఛార్జ్ షీట్ కూడా వేశామని చెప్పుకు వస్తున్నారు.మొదలు లేనిది చివరలో ఎందుకో ఇన్ని చిత్రాలు వారికే తెలియాలి.ఇంతా జరుగుతున్న పై అధికారుల ఉలుకు పలుకూ లేకుండా ఉన్నారంటే వారిని ఇంకెమనాలో అర్థం కావడం లేదు.కూటమి ప్రబుత్వం లో కూడా ఇన్ని కుట్రలున్నాయా అని అచ్చర్య పోతున్నారు అక్కడి ప్రజలు

## విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

మొదటిపేజీ తరువాయి

అరైవల్ బ్లాక్ లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయు డు సీఎంకు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టు పై పనిచేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని.. దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి సీఎంకు వివరించారు.

# సాక్షి యాజమానీ భారతి రెడ్డి ఆంధ్రప్రదేశ్ మహిళా లోకానికి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి.

## మహిళల అవమానించిన సాక్షి టీవీ ని సాక్షి పత్రికను ప్రెస్ కౌన్సిల్ రద్దు చేయాలి.. గాజువాక టిడిపి మహిళలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సాక్షి డిబేట్లో అమరావతి మహిళా లను అత్యంత జుగుప్సాకారంగా వ్యాఖ్యలు చేయించిన యాజమాన్యంపై బేసరత్తుగా క్షమాపణలు. వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సాక్షి డైరెక్టర్ భారతి రెడ్డిలు రాష్ట్ర మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని గాజువాక నియోజకవర్గ తెలుగు మహిళలు పాత గాజువాక జంక్షన్లో ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గాజువాక టిడిపి మహిళలు సర్వశుద్ధి అనంతలక్ష్మి. సిగటాపు సుజాత. 78వ ఇన్చార్జ్ అడుసుమల్లి దీప్తి. అరుణకుమారి. మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి. గాజువాక మహిళా నాయకులు కాకి స్వరూప రాణి. ఎర్ర మధులత. గల్లా హరిత. గీత. బుజ్జమ్మ. ఐ టీడీపీ కొత్తపల్లి ఉషారాణి. లకోజ్ దేవి. నమ్మి ఉష. కనితి సన్యాసమ్మ. చల్లా చంద్ర. శ్వేత. పోలవరపు జ్యోతి. రాణి. ప్రమీల. లక్ష్మి. భాగ్యలక్ష్మి. కోరుకొండ ఉమా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు టిడిపి గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్. 86వ అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణ. 65వ అధ్యక్షులు రట్టి వాసు. 75 వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు రాష్ట్ర టిడిపి నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు మొలకపల్లి పెంటయ్య. నంబరు పెద్దదేవుడు పోతున్న వెంకట్రావు తదితరులు సంఘీభావం తెలియజేశారు

# శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం

## స్వామి వారి కృష్ణాపురం గోసాలలో ఘనంగా ఏరువాక ఉత్సవం ఇఓ వెంద్ర త్రినాధ రావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



హిందూ మత విశ్వాసాల ప్రకారం, పౌర్ణమి తిథులలో జ్యేష్ఠ పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.. నిండు చంద్రుడు పౌర్ణమి తిథి వేళ ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ మాసానికి జ్యేష్ఠ పౌర్ణమి లేదా ఏరువాక పున్నమి అని పేరు వచ్చిందని పండితులు చెబుతారుఈ నేపథ్యంలో 11 జూన్ 2025 బుధవారం నాడు జ్యేష్ఠ పౌర్ణమి లేదా ఏరువాక పున్నమి వచ్చింది. ఈ పవిత్రమైన రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజను చేస్తారు. ఇది అనాది కాలం నుంచి వస్తున్న ఆచారం. ఈ సమయంలో తమ పొలాల్లో ఎద్దులతో నాగలితో దుక్కి దున్నడాన్ని 'ఏరువాక' అంటారు. ఏరు అంటే ఎద్దులను కట్టి దున్నడానికి ఆరంభమని చెబుతారు.ఈ సందర్భంగా శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి కృష్ణాపురం గోసాల యందు ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు ఈ వేడుకను శాస్త్ర పరంగా ప్రారంభించారు ఏరువాక సందర్భంగా ఈ పవిత్రమైన రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు నాగలపట్టి భూమిని దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి వారు మాట్లాడుతూ ఏరువాక రైతులు పండగని వేద కాలంలో ప్రతి పనిని యజ్ఞంగానే భావించేవారని. ప్రాచీనకాలం నుంచి జ్యేష్ఠ పూర్ణిమను ఏరువాక పూర్ణిమగా పిలుస్తారని ఆయన తెలిపారు.భూమాతకు ప్రత్యేక పూజలు.జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, జ్యేష్ఠ నక్షత్రం వేళ నాగలి సారించి పనులు ప్రారంభించడానికి మంచి రోజుగా భావిస్తారనీ. అందుకే వర్ష బ్రుతువు ప్రారంభం కాగానే, రైతులు ఉదయమే ఎడ్లను శుభ్రం చేసి, వాటి కొమ్ములకు రంగులు పూసి గజ్జెలు, పూలతో అలంకరించి కట్టేకాడిని ధూప దీప నైవేద్యాలతో పూజిస్తారనీక్షేత్రపాలకుని మంత్రాలతో స్తుతించి నాగలితో భూమిని దున్ని విత్తనాన్ని చల్లడం వంటి పద్ధతులను ఆచరించే వారిని ఆయన తెలియజేశారు. ఏరువాక ఉత్సవంలో గోసాల సీనియర్ సహాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు

# వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో వైద్య పరీక్షలు:

## సమస్యలపై కూటమి ప్రభుత్వం కు నివేదిక సానుకూలంగా స్పందించిన కలెక్టర్


ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యూజెఎఫ్) ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం విశాఖపట్నం జిల్లా ఫెడరేషన్ యూనిట్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను కలిసి దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం కు తెలియ చేయాలి అని కోరుతూ 12 అంశాలు పై వినతి పత్రం సమర్పించారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వర్కింగ్ జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఈ నెల 21వ తేదీన జరగనున్న యోగాంధ్ర కార్యక్రమం పూర్తయిన వెంటనే దీనికి సంబంధించిన నిర్ణయం తీసుకుంటామన్నారు. చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, త్వరలో ఏర్పాటు చేయనున్న అక్రెడిటేషన్ కమిటీలో ఎపిడబ్ల్యూజేఎఫ్, ఎపిబిజెఎ లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హెూం మంత్రి ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ, జిల్లాల్లో పోలీసు ఉన్నతాధి కారులతో కూడిన కమిటీలను తక్షణం ఏర్పాటు చేసి జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. మీడియా అకాడమీని బలోపేతం చేసి, ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు కార్మిక భీమా, ఆరోగ్య బీమా సదుపాయం వర్తింపచేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జర్నలిస్టులకు పింఛను సదుపాయం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, చింతాడ మదన్ ఆంధ్రప్రదేశ్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వి. ఎస్. జగన్ మోహన్ రావు ఇతర ప్రతినిధులు కె.వి శర్మ, పి రవిశంకర్, బి. అప్పల నాయుడు, కే సత్యనారాయణ,కె. తులసీదాస్, టి. కృష్ణమూర్తి, నగేష్, పి. శ్రీనివాసులు నాయుడు, డి. పి నాయుడు, జి. ఆర్. ఎస్. రమేష్,రమణమూర్తి, పి శ్రీలత, బి రేణుక, జి. సత్యనారాయణ, బి తేజ,శివ, రమేష్,వెంకటరమణ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. నోవోటెల్, వీఎంఆర్డీఏ డెక్ భవనం, వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ అజిత ఇతర అధికారులతో కలిసి బుధవారం సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. ప్రాథమిక సమాచారం మేరకు ఆ రోజు ఉదయం మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ (%వీచీ=జు%) ఆధ్వర్యంలో నోవాటెల్ హెూటల్లో రెన్యువబుల్ ఎనర్జీ వర్క్ షాప్ జరగనుండగా, మధ్యాహ్నం అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరగనుంది. అనంతరం వీఎంఆర్డీఏ పరిధిలో నూతనంగా నిర్మించిన డెక్ భవనం, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. అక్కడే కొన్ని పారిశ్రామిక సంస్థలు, ఐటీ సంస్థలతో ఒప్పందాలు (ఎంవోయూ) జరగనున్నాయి. తదుపరి వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాకు చేరుకొని వివిధ పరిశ్రమలకు సంబంధించి శంకుస్థాపనలు, పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానున్న వేదికలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు

# సేంద్రియ ఎరువుల గుంతలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**- 16 వేల గుంతలకు ఈ నెలలో గ్రౌండింగ్ మేళా నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



పారిశుద్ధ్యం సమస్యకు చెక్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బహుళ ప్రయోజనాలున్న సేంద్రియ ఎరువుల గుంతల నిర్మాణ పనుల ప్రారంభానికి ఈ నెలలో మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు, పథకం అనుసంధానంతో చేపడుతున్న పనుల్లో పురోగతిపై కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ఆర్డీవోలు, ఎంపీడీవోలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతల(కంపోస్ట్ పిట్)పై పెద్దఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత మంజూరైన 16 వేల గుంతల ఏర్పాటుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. కంపోస్టు పిట్లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును మిద్దె తోటలకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చన్నారు. అదే విధంగా కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు ఈ నెల 20వ తేదీలోగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి జిల్లాలో 2025-26కు గాను 80 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 27.99 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని.. గ్రామం, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం రూ. 307 ఉపాధి హామీ శ్రామికులకు లభించేలా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న పంట కుంటలు, ఉద్యాన పంటల సాగుపైనా కలెక్టర్ లక్ష్మీశ సమీక్షించి, లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము పాల్గొనగా.. క్షేత్రస్థాయి అధికారులు వర్చువల్గా హాజరయ్యారు.

# బీఎస్సీ నర్సింగ్ కోర్సులో అడ్మిషన్లకు ఏపీఎన్ సెట్-2025 నిర్వహణ

**-దరఖాస్తులు 20.06.2025 వరకు స్వీకరణ**

**-06 జూలై న ఏపీఎన్ సెట్-2025 ప్రవేశ పరీక్ష**

**-డాక్టర్ పి. చంద్రశేఖర్, ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ కు మంచి ఉపాధి అవకాశాలు, ఆదరణ ఉన్నాయని నర్సింగ్ కోర్సు చేసేవారికి ఇదొక మంచి అవకాశమని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం ఆవరణలో ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను 12 వ వైస్ చాన్స్ లర్ గా డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం కు వచ్చానన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు లో అడ్మిషన్లకు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష (%ూూాచీజజు%-2025) నిర్వహించాలని ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తెలియజేసిందని అందుకు అనుగుణంగా మే 27, 2025 న నోటిపికేషన్ విడుదల చేసామన్నారు. జూలై 6, 2025 ఏపీఎన్ సెట్ %-% 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సులో 2025-26 సంవత్సరం ప్రవేశాలకుగాను డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజాన విశ్వ విద్యాలయం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ధరఖాస్తులను 28.05.2025 నుండి 20.06.2025 వరకు స్వీకరిస్తున్నామన్నారు. చివరి రోజు 20.06.2025 న ఆన్ లైన్ ధరఖాస్తులను సాయంత్రం 6 గంటల వరకు స్వీకరిస్తామన్నారు. గతంలో ఈఏపీఎమ్ సెట్ (%జూూాజజు%) ఫలితాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరిగేదన్నారు. రాష్ట్రంలో 13,710 నర్సింగ్ సీట్లు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే 5 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, ముున్ముందు ఇవి 15000 వరకు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. జూలై 1 న బీసీ రాయ్ దినోత్సవం సందర్భంగా పాటించే జాతీయ డాక్టర్ల దినోత్సవం నాడు పది మంది ఉత్తమ సేవలు అందించిన డాక్టర్లకు అవార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా వస్తారన్నారు.

యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ కు ప్రత్యేక ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో నర్సుల కొరత మనకు చాలా ఉందని, ఇక్కడ నర్సింగ్ కోర్సు చేసి చాలామంది విదేశాల్లో ఉన్న డిమాండ్ దృష్ట్యా అక్కడ పనిచేయడానికి ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ దేశాలకు, జర్మనీ దేశాలకు వెళ్లుతున్నారన్నారు. సంవత్సరానికి 3 లక్షల వరకు ఆదాయం వీరికి వస్తుందన్నారు. నర్సింగ్ లో ఇతర దేశాల్లో అధిక జీతాలకు మన విద్యార్థులు పని చేస్తున్నారన్నారు.. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఇతర దేశాల భాషలు కూడా నేర్పిస్తున్నారన్నారు. నర్సింగ్ సెట్ లో 100 మార్కులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇంగ్లీషు, నర్సింగ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులుగా ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రాల వారు కూడా దరఖాస్తు చేస్తారు కనుక 15 వేల వరకు అప్లికేషన్స్ వస్తాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం 1000 మందికి 3 మంది నర్సులు ఉండాలని, మన దేశంలో 1.9 మంది నర్సులు (దాదాపు 2 మంది) మాత్రమే ఉన్నారన్నారు.. నర్సింగ్ కు ప్రపంచ వ్యాప్తంగా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సీహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ నర్సింగ్ పరీక్ష 100 మార్కులకు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఉంటుందని ఏ భాషలో అయినా రాయొచ్చన్నారు. ఇంటర్మీడియెట్ లెవల్లో ఒక్కో సబ్జెక్ట్ కు 20 మార్కులు చొప్పున బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషు, నర్సింగ్ కు సంబంధించి రాష్ట్ర, సెంట్రల్ సిలబస్ నుంచి ప్రశ్నలు ఉంటాయని, నెగిటివ్ మార్కులు లేవన్నారు. కంప్యూటర్ అలవాటు లేనివారికి వారం రోజుల పాటు మాక్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ http://drntr.uhsap.in ను సంప్రదించి, ధరఖాస్తు చేయొచ్చు..

# అతి త్వరలోనే నిడదవోలు పట్టణంలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు సర్వతోముఖాభివృద్ధి కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ వెల్లడి**

**త్వరలోనే తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు.**

**.ఇది ప్రజా ప్రభుత్వమని, మంచి ప్రభుత్వమని తెలిపిన మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు/ఉండ్రాజవరం





నిడదవోలు పట్టణంలోని 30 పడకల ఆస్పత్రిని రాబోయే రోజుల్లో 100 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేసి తీరుతామని, ఇప్పటికే ఆ దిశగా గట్టి ప్రయత్నం చేస్తున్నామని, అతి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో ఆధునికీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని( బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్) మంత్రి దుర్గేష్ స్వయంగా ప్రారంభించారు. అంతకుముందు పెరవలి మండలం కానూరులో, నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామాల్లో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల్లో అదనంగా రూ. 9.83 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన 6 పడకల యూనిట్ లను అదే విధంగా ఎమర్జెన్సీ కోవిడ్ రెస్పాన్స్ పాయింట్ (ఈసీఆర్ పీ) లను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేశారు. బాలలచే కేక్ కట్ చేయించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో ఆరోగ్య కేంద్రాలను విస్తృతపరచడం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, గుంతలు లేని రహదారులు ఉండాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. నేడు నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తాము ప్రారంభించిన భవనాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య సదుపాయం అందేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అదనపు భవనాల ప్రారంభోత్సవంలో భాగంగా రోగుల నిర్ధారణకు, రోగుల రుగ్మతలకు అందించే చికిత్సలకు ఉపయోగపడే పాథాలజీ ల్యాబ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజారోగ్యంపై సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ లు ప్రత్యేక దృష్టిసారించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతి చోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అప్ గ్రేడ్ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు పాథాలజీ సేవలు మరింత అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జాతీయ స్థాయి హెల్త్ కమిషన్ పీహెచ్ సీల్లో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీహెచ్ సీల్లో మరిన్నిసేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

### నాడు అధ్వాన్నమైన రహదారులు...నేడు అద్దంలా మారిన రోడ్లు

గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఖండవల్లి గ్రామంలో కొత్త రోడ్లు వేయకపోగా పాత రోడ్లు మరమ్మత్తుకు నోచుకోలేక వాహనదారులు ప్రమాదాల బారిన పడిన దుర్భర పరిస్థితులు చూశామని మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అధ్వాన్న రోడ్లు దర్శనమిస్తున్నా తట్టెడు మట్టి కూడా వేయలేని దౌర్భాగ్య స్థితికి ఆ గుంతల రోడ్లే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి చర్చించి నియోజకవర్గంలో ఇప్పటివరకు కేవలం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రిందే దాదాపు రూ.31 కోట్లు ఖర్చు చేసి రోడ్లను వేశామన్నారు. లింకు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చామన్నారు. ఇప్పటికే చాలా రోడ్లు ప్రారంభించామని, రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణంలో, ఇతరత్రా మండలాల్లో మరిన్ని లింకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ ని ఖండవల్లికి చెందిన గ్రామస్థులు కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఖండవల్లి గ్రామాల్లో పుంత రోడ్లు, డ్రైనేజీలు కావాలని ప్రజలు కోరారన్నారు. త్వరలోనే డ్రైనేజీలు బాగు చేస్తామన్నారు. టిడ్కో, ఎన్టీఆర్ గృహ నిర్మాణాల అంశాలపై ఏ రకంగా ముందుకు వెళ్లాలనే అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా గోదావరి నీరును నిడదవోలుకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. విజ్జేశ్వరం దగ్గర గ్రిడ్ ఏర్పాటు చేసి తద్వారా గ్రామగ్రామానికి మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులు దుబారా చేసిందన్నారు.

### సుపరిపాలన అందిస్తోన్న కూటమి ప్రభుత్వం.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ఉపయోగపడే పథకాల ద్వారా శాశ్వత పరిష్కారం తీసుకొచ్చే ఆలోచనలను చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రిగా పదవి స్వీకారం చేసి ఏడాది అవుతున్న సందర్భంగా తాము సంవత్సర కాలంగా చేసిన పనులు ఆనందాన్ని నింపుతున్నాయన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే రోడ్ల విషయంలో తాము విజయం సాధించామన్నారు. ఇది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని ప్రజల ప్రభుత్వమని అభివర్ణించారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గాన్ని శేషారావుతో కలిసి సర్వతోముఖాభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నిడదవోలు అద్భుత నియోజకవర్గంగా రూపుదిద్దుకునేందుకు అన్ని అవకాశాలున్నాయన్నారు. కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. పెన్షన్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, కొత్త పెన్షన్లు అందిస్తామన్నారు. దీపం పథకం ద్వారా ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంత మంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం స్కీమ్ వర్తించేలా చేస్తామని సీఎం చెప్పినట్లు మంత్రి తెలిపారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేస్తామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టుకు, ఇతరత్రా అంశాల్లో కేంద్రం సహకారం మెండుగా ఉందన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థులను అభినందించి ప్రైజ్ మని అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలానికి చెందిన విద్యార్థులు 10వ తరగతిలో ప్రతిభను కనబరిచి షైనింగ్ స్టార్ అవార్డులను మంగళవారం ఏలూరు లోని జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి చేతుల మీదగా అవార్డులు అందుకున్న విద్యార్థులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అయన క్యాంపు కార్యాలయం బర్రింకలపాడు లో అభినంధించి శుభాకంక్షాలు తెలిపారు. వారికి ఉన్నత చదువులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అయన అందిస్తానన్నారు. షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న కలపర్తి సాయి పవన్ కుమార్ జీలుగుమిల్లి జడ్. పి. హెచ్.ఎస్,దూదేకుల సమీరా జీలుగుమిల్లి జడ్.పి.హెచ్.ఎస్, పావురల హేమ సాయి లక్ష్మి కామయ్యపాలెం, జడ్పీహెచ్ఎస్, మొడియం కార్తీక్ జి. టి. డబ్ల్యూ. ఏ. హెచ్.ఎస్, మడకం వారి గూడెం, చిట్ల భువన విద్యశ్రీ,ఎస్టీఎస్ పీటర్, అండ్ పౌల్ దర్భ గూడెం. విద్యార్థులకు ఎమ్మెల్యే పదివేల రూపాయలు చొప్పున మనీ ప్రైజ్ చెక్కులను అందజేశారు.

## కూటమి ఆధ్వర్యంలో గ్రామాలను అభివృద్ధి చేద్దాం
### మండల అధ్యక్షులు హరిబాబు

ప్రజా భూమి, కామవరపుకోట



గ్రామాలలో తన మన భేదం లేకుండా కూటమి ఆధ్వర్యంలో గ అభివృద్ధిని సాధిద్దామని టి డిపి మండల అధ్యక్షులు హరిబాబు అన్నారు. కామవరపుకోట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఏలూరిహరి రామకృష్ణ (హరిబాబు), తన నూతన పదవిలోకి ఎన్నికైన అనంతరం ప్రజలకు మరింత దగ్గరయ్యే దిశగా ముందడుగు వేశారు. తాజాగా జిలకరగూడెం గ్రామాన్ని సందర్శించిన హరిబాబు గ్రామ ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు, అవసరాలు స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు పూల కుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరిబాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని, కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ ఏలూరిహరిరామకృష్ణ (హరిబాబు), మాజీ ఏఎంసీ హనుమాన్ చైర్మన్ కోనేరువెంకటసుబ్బారావు, మాజీ జడ్పీటీసీ గంటాసుధీర్,బాబు, నెక్కలపుసూర్యనారాయణ రావు , బీజేపీ మండల అధ్యక్షులు ఎస్ఆర్ఆర్ సూర్యనారాయణరాజు, బాలవర్ణరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కటకం సత్యనారాయణ, కనమతరెడ్డిబినరేంద్రబిరెడ్డి, ఎస్ఎంఎస్ చైర్మన్ డాన్-దివాకర్-బొబ్బిలి, మల్లెల్లిబికాంతారావు గోధుమబిమధు, పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, అభిమానంతో సంబరాలు జరుపుకున్నారు. హరిబాబు మాట్లాడుతూ "గ్రామాల్లో అభివృద్ధి పాదయాత్రల్లో కాదు - ప్రజల మద్దతుతోనే జరుగుతుంది. ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో సాగేందుకు నేను అంకితభావంతో పనిచేస్తాను" ఈ సందర్భంగా గుంటుపల్లి పంచాయతీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఘంటాసత్యనారాయణ, బొంతుబిశేషు, దేవరపల్లిపాపారావు ఎస్ వి పి కేహెచ్ నాగరామరాజు, బాహుబలెందినిమోహన్-సింగ్,బాహుబలెందినిదివాణం,డాకూరివీరభద్ర, డాకూరి లుర్దురాజు, డాకూరిశ్రీను,బత్తులప్రభాకర్, బత్తులనాని, కలతోట°బాబూరావు, వీరంకరాంబాబు, కొనకళ్ళ ఉదయ్ భాస్కర్, శుద్ధిశెట్టిబిరామకృష్ణ, శుద్ధిశెట్టిరాంబాబు, వంటుపల్లినరేష్, నాగళ్ళసీతారాంబాబు, పాల్గొన్నారు.

## బుట్టాయగూడెంలో కొనసాగుతున్న రిలే దీక్షలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని, ఏజెన్సీలో ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ కె. ఆర్. పురం ,ఐటీడీఏ పరిధిలో బుట్టాయి గూడెం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట చేస్తున్న నిరాహార దీక్షలు బుధవారం 28వ రోజుకు చేరాయి. ఈ రిలే నిరాహార దీక్షలకు బుట్టాయిగూడెం మండల ఆదివాసి మహిళా టీచర్స్ కె.ధనలక్ష్మి, టి.జానకి, కె. ద్రౌపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పైదా పోతురాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్ బుట్టాయిగూడెం మండల అధ్యక్షుడు రవ్వ బసవరాజు, ప్రధాన కార్యదర్శి పూసం శ్రీను, కుంజా రమేష్, మోసం కన్నప్ప రాజు, సోదెం ముక్కయ్య దీక్షలో పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎస్సై కి పరిచయమైన దేశం శ్రేణులు

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించి న ఎస్సై పి నవీన్ ని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి శ్రేణులంతా కలిసి పరిచయం చేసుకున్నారు. కలిసిన వారిలో శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ, కట్టం రాంబాబు, గొంది నాగేశ్వరరావు, చాపల శ్రీను, అమరవరపు వెంకన్న, పసుపులేటి లక్ష్మయ్య, కోటిపల్లి ముత్యాలరావు, కురిమెళ్ళ సుధాకర్, పుల్లారావు పాషా, సరిహద్దుల వీర్రాజు, వాసిరెడ్డి జగన్, రామారావు, చిట్టిపోతుల పోసి, సలీం, త్రిమూర్తులు, కురిమెళ్ళ కృష్ణ, కుక్కునూరు సత్తిబాబు రాంబాబు, జేమ్స్, శ్రీను, సీతారాములు, కన్నయ్య,హనుమంతు, సవలం సూరి, ముత్యాలు, ఇంకా అనేకమంది నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## పి4 కార్యక్రమాన్ని సాకారం చేస్తూ రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా చేయూతని అందించిన దెందులూరు ఎమ్మెల్యే

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



దెందులూరు నియోజకవర్గం దెందులూరు గ్రామానికి చెందిన పంది శ్రీను అనే వ్యక్తి గతంలో గొర్రెలను పెంపకం చేస్తూ జీవనం సాగించేవారు. అనుకోని కారణాలు రీత్యా జీవాలను కోల్పోయి ఆర్థికంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమాన్ని సాకారం చేసేలా చొరవ చూపిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంది శ్రీను ను బంగారు కుటుంబం గా గుర్తించి, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో శ్రీనుకి 100 గొర్రెలను అందించటం జరిగింది.

## కోరుకొన్న చోట పునరావాసం కలిపించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పోలవరం నిర్వాసితులు కోరుకొన్న చోట పునరావాసం కలిపించాలని, మండలంలోని వడ్డిగూడెం, రాజుపేట, చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీలలో ఉన్న గిరిజనేతర నిర్వాసితులు పోలవరం అడ్మిన్ స్టేవ్ కలక్టర్ అభిషేక్ ని బుధవారం కలసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తూర్పు గోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ మండలాలలో పునరావాసం కల్పించాలని కోరారు. దీనికి కలక్టర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈకార్యక్రమంలో బొడ్డు. సత్యనారాయణ, వడ్డాణపు.రాజారావు కడుపు.రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సౌర విద్యుత్

**వ్యవసాయ శాఖకు చెందిన కార్యాలయాలు, మార్కెట్ కమిటీలు, రైతుబజార్లకు సౌర విద్యుత్-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ను బుధవారం మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నదన్నారు. సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకుని వారిలో షెడ్యూల్డ్ కులాలు, తెగల వారికి ఉచితంగాను, వెనుకబడిన తరగతుల వారికి అదనపు సబ్సిడీ అందిస్తున్నదన్నారు.ప్రతీ శాసన సభ్యులు తన పరిధిలో 10 వేల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించేలా లక్ష్యాన్ని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, అనుబంధశాఖల కార్యాల యాలు, మార్కెట్ కమిటీలు, రైతుబజార్లకు దశలవారీగా సోలార్ పానెల్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.ఏలూరు మార్కెట్ యార్డ్ గుంటూరులోని మిర్చి యార్డ్ లాగా పెద్ద మార్కెట్ యార్డ్ అని, నిమ్మకాయల పంట ఎక్కువగా వస్తుందన్నారు. ఏలూరు మార్కెట్ యార్డ్ లో 35 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ కారణంగా ప్రతీ నెలా 60 రూపాయల వరకు విద్యుత్ ఆదా కలుగుతుందన్నారు. ఈ లెక్కన 2, 3 సంవత్సరాలలో సోలార్ విద్యుత్ పై పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేస్తుందని, అందుకే ప్రజలందరూ తమ ఇళ్లపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్. పెదబాబు, ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు ప్రభృతులు పాల్గొన్నారు.

## సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసం వికసిత్ కృష్ సంకల్ప్ అభియాన్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



రైతులకు వివిధ పంటల సాగు పద్ధతులు, రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడానికి వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి డి.ముత్యాలరావు తెలిపారు. మండలంలోని పడమర రేగులకుంట, కోయం కంపాలెంలలో బుధవారం వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ప్రసంగిస్తూ వరి,పత్తి, అరటి, మినుము, పెసర మొక్కజొన్నలలో అధిక దిగుబడులు ఇచ్చే రకాలు, మేలు అయిన సమగ్ర యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. భూసార మరియు ఆకు పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. రైతులు కృషి విజ్ఞాన కేంద్రం యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ యువతకు కేవీకే నిర్వహించే స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలను సాధించాలన్నారు. పశుగ్రాస రకాలను, కోళ్లవ్యాధులు, వాటి నివారణకు సూచనలు చేశారు. గేదెల గొంతు వ్యాపారికి పేకాలు వేయడం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్‌లో అధిక దిగుబడులను సాధించే విధానాలపై పలు సూచనలను చేశారు. రైతులకు కూరగాయల సాగుపై ముద్రించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను వివరిస్తూ, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేవీకేలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు, గిరిజన ఉప ప్రణాళికలో తేనెటీగల పెంపకం, పుట్టగొడుగులు, వర్మీ కంపోస్ట్ తయారీలపై అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వ పథకాలు, డ్రోన్ దీదీ పథకం ద్వార యంత్రీకరణను సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, కె.వి.కె విస్తరణ అధికారి డాక్టర్ వి.దీప్తి. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె నాగరాజు కుమారి, ఆయిల్ పామ్ పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామచంద్రుడు, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మేరీ రాణి, ఉద్యానవన అధికారి నవీన, మండల వ్యవసాయశాఖ అధికారి డి. ముత్యాలరావు, వ్యవసాయ, పశు వైద్య సహాయ అధికారి భాగ్య, శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## ఏలూరు నగర అభివృద్ధి సంస్థ చైర్మన్ శివ ప్రసాద్ ను అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు నగర అభివృద్ధి సంస్థ (ఈ.యు.డి.ఏ) చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పెద్దిబోయిన శివప్రసాద్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. ఏలూరు ఈ.యు.డి.ఏ కార్యాలయంలో చైర్మన్ శివప్రసాద్ ను ఎంపీ మహేష్ కుమార్ బుధవారం కలిశారు. చైర్మన్ శివ ప్రసాద్ కు ఎంపీ మహేష్ కుమార్ పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఏలూరు నగర అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి పదవికి వన్నె తీసుకురావాలని ఎంపీ సూచించారు. ఏలూరు నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే విషయంలో తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన శివప్రసాద్ కు అధిష్టానం చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించి సముచిత స్థానం కల్పించిందని ఎంపీ తెలిపారు. అనంతరం ఈ.యు.డి.ఏ చైర్మన్ శివప్రసాద్, అధికారులు ఎంపీ పుట్టా మహేష్ కు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

## వరదలు వచ్చేస్తున్నాయి.. పునరావాసం కల్పించండి. రుద్రంకోట గ్రామస్తులు.

ప్రజాభూమి, వేలేరుపాడు



గోదావరి వరదలు వచ్చే సమయం ఆసన్నమైంది మాకు పునరావాసం కల్పించండి అని రుద్రంకోట గ్రామానికి చెందిన ప్రజలు బుధవారం తాసిల్దార్ డివి సత్యనారాయణకు వినతి పత్రం అందించారు. గోదావరి వరదలు ప్రారంభమొదలు గత సంవత్సరం తాము పడ్డ అవస్థలు వర్ణ నా తీతమనీ అటువంటి బాధలు మరల ఈ సంవత్సరం భరించలేము అని ఈ సంవత్సరం ముందే తమకు పునరావాస కాలనీలైన చల్లవారిగూడెంలో గృహాలు చూపించి తరలించాలని కోరారు. గత సంవత్సరం మాదిరి గుట్టలపై మెట్టలపై తమను ఉంచితే క్రిమి కీటకాల బారిన పడి ప్రాణాపాయ స్థితిని ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ముందుగానే తమకు విన్నవించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గుట్టలపై మెట్టలపై ఉంచే ఏర్పాట్లు చేయవద్దని పునరావాస కాలనీలకే తరలించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అమరవరపు వెంకన్న, ముదిగొండ రామకృష్ణ, ఎనగంటి వెంకటరావు, కొవ్వాల క్రాంతి కుమార్ ,సారే బాబ్జి, మెండం నారాయణ, కొవ్వాల బాబు, పుల్లాకు, బక్కయ్య తదితరులంతా ఉన్నారు.

## కింగ్ డామ్ ఆఫ్ హెలీ గాడ్ మినిస్ట్రీస్ సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల కేంద్రంలోని బి సి కాలనిలో కింగ్ డామ్ ఆఫ్ హెలీ గాడ్ మినిస్ట్రీస్ సహకారంతో, పేదపిల్లలకు ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేసిన విద్యార్థులకు, బుధవారం ఫాస్టర్ కె కృపారావు ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపించేశారు. ఈ ట్యూషన్ సెంటర్ లో 15 మంది పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్ తో పాటు ప్రతి రోజు ఉచితంగా భోజనాలు కూడా ఏర్పాటు చేసి నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ కృపారావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పేద విద్యార్థుల చదువు కొరకు సహాయం చేస్తే బావితరాలను ముందుకు నడిపించగలము అన్న భావనతో, బి సి కాలనీలో ఉన్న ట్యూషన్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పండగ సమయాల్లో వస్త్రాలు కుడా భవిషత్ కాలంలో సహాయం చేస్తాము అని అన్నారు. ఈ విదముగా చదువు కుంటున్న విద్యార్థులకు ఉచిత సహాయక కార్యక్రమలు చేస్తున్న పాస్టర్ కె కృపారావు ని విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కింగ్ డామ్ ఆఫ్ హెలీ గాడ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ జయ ప్రకాష్, పాస్టర్ జాన్ రాజ్, పాస్టర్ కృపావరం, బ్రదర్ జోషప్, ట్రూత్ ఇవాంజిలికల్ చర్చ్ పాస్టర్ కె కృపారావు, కె భారతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలి
### జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






శరీరానికి సమతుల్యతో పాటు దృఢత్వాన్ని అందించే యోగాపై ప్రజలకు విస్తృత స్థాయిలో శిక్షణ, అవగాహన కార్యక్రమాలను యోగాంధ్ర ద్వారా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ వద్ద బుధవారం జరిగిన యోగాంధ్ర 2025 కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ టి. సీతా రామమూర్తి పాల్గొని యోగాసనాలు అభ్యస కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రసంగిస్తూ ప్రతిరోజు యోగా, వ్యాయామం చేయటం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న యోగాసనాల కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఆరోగ్యాంధ్ర సాకార దిశగా ఈ యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో ఈనెల 21 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగు లేద్దామన్నారు. అనంతరం డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ సీతా రామమూర్తి మాట్లాడుతూ ...ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈనెల 21 వరకు.. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. చివరి రోజున జిల్లాలో 5 లక్షల మందితో 50 కి పైగా ప్రదేశాలలో నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14 న మాక్ డ్రిల్ గా నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు. భారతదేశ వారసత్వ సంపదైనా యోగాను అభ్యసించడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండవచ్చని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి. శైలజా వల్లి, ఎస్ఈ(ఇంజనీరింగ్) ఎం.సీహెచ్. కోటేశ్వరరావు, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, సీఎంఎం రామలక్ష్మి, అకౌంటెంట్ పి.వి.బి.రమణరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఎస్ ఈ విద్యుత్ టి తిలక్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన పండుగ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి లో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం ప్రక్కన కుటమి ప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా పాలన పండుగ కార్యక్రమం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే టీటీడీ బోర్డు నెంబర్ జ్యోతుల నెహ్రు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలంలోని 2025 –26 సంవత్సరం లో పలు అభివృద్ధి పనులకు పైలాన్ ఆవిష్కరణ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయినప్పటి నుంచి గండేపల్లి మండలంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని మిగిలిన 5. కోట్ల 50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు.కూటమిప్రభుత్వం ఏర్పడిన నుండి అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ప్రజలకు సంక్షేమ అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఆయన అన్నారు. సంపదను సృష్టించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడపా భరత్ కుమార్, కుంచె రాజా, పరిమి బాబు, కొత్త కొండబాబు, బస్వా వీరబాబు, కందుల చిట్టిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఈ ఈ, ఆర్ అండ్ బి ఈ ఈ, గండేపల్లి ఎమ్మార్వో, ఎండిఓ, కుటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మమతా స్కూల్ 10వ తరగతి విద్యార్థిని ధన్య హాసిని ప్రతిభ అవార్డు



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం మమత స్కూలు పదో తరగతి విద్యార్థిని ధన్య హాసినికి కాకినాడ టీటీడీ కళ్యాణ మండపం లో రాష్ట్ర మున్సిపల్ శాఖ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ మరియు డి ఇఓ పి రమేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు ప్రతిభ అవార్డు ద్వారా 20 వేలు గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం అందుకుంది. మమత స్కూల్ కరెస్పాండంట్ కట్టనాగేశ్వరరావు తల్లిదండ్రులుమరియు పట్టణ ప్రజలు స్టాఫ్ హర్షం వ్యక్తం చేశారు

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించిన కూటమి నాయకులు.





ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నూతన భవనం ఆరు కోట్ల 50 లక్షలతో గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నుంచి వర్చువల్ గా ప్రారంభించగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా 30 పడగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 6 కోట్ల 50 లక్షలతో అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ఈరోజు ప్రారంభించుకున్నామని అన్నారు. ఇక్కడే పోస్టుమార్టం నిర్వహించడానికి బిల్డింగ్ కూడా నిర్మించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్రావు. మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, డాక్టర్ స్వప్న, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, డాక్టర్ ప్రణీత్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని బాధితురాలికి “కృష్ణార్జున ఫౌండేషన్ వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూనవరం మండలంలోని టేకుబాక గ్రామంలో ఇటీవల 'ముప్పిడి పుల్లమ్మ” ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధమైంది. సర్వం కోల్పోయిన ఈ పేద వృద్ధురాలికి “కృష్ణార్జున ఫౌండేషన్ ' అధ్యక్షుడు 'కాకునూరు కృష్ణార్జునరావు.. బియ్యం, చాప, బకెట్, చీరలు, నూనె డబ్బా, సబ్బులు, కూరగాయలు మొదలైన నిత్యవసర సరుకులను బుధవారం వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో మడకం వెంకటేశ్వర్లు, గోళ్ళ వెంకన్నపాల్గొన్నారు.

## రేపు బహిరంగ వేలం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

పలు కేసుల్లో ముద్దాయిల నుంచి సరైన పత్రాలు లేనటువంటి పట్టుకున్న వాహనాలను వాటి మరమ్మత్తుల అనంతరం పనికిరాని మిగిలిన విడిభాగాలను కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 13వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తిగల బిడ్డర్లు సమయానికి హాజరై వేలంలో పాల్గొనాలని తెలిపారు. ఆసక్తిగల బిడ్డర్స్ అందరూ కాకినాడ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ని 9440796553 ఈ నెంబర్లో సంప్రదించాలని కోరారు.

## కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే ప్రజా అవసరాలు తీర్చింది

### జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి గ్రామాలలో కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సర వేడుకలు



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జగ్గంపేట నియోజకవర్గం లోని కిర్లంపూడి,జగ్గంపేట, గండేపల్లి గ్రామాల్లో 2025 –26 సంవత్సరం లో పలు అభివృద్ధి పనులకు పైలాన్ ఆవిష్కరణ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. జగ్గంపేట లో జరిగిన కార్యక్రమానికి కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ హాజరై శంకుస్థాపన స్థూపం ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు అయినప్పటి నుంచి జగ్గంపేట నియోజకవర్గంలో 21 కోట్ల 35 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడి నుండి అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని ప్రజలకు సంక్షేమ అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఆయన అన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.. డీఎస్సీ పరీక్షలు కూడా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది. నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జనసేన ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, మూడు మండలాల కూటమి నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల పాలిట దైవంగా భావించే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లో న్యాయవాదికి ఘన సత్కారం....

**నాగార్జున యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపికైన సందర్భంగా హైకోర్టు న్యాయవాది మెడబలిని చలపతిరావును కొసిరెడ్డి గణేష్ దుస్సాల్వ కప్పి పూలమాల పొర సన్మానం..**



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో సిపిఐ ఎం.ఎల్ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మెడబలిమి చలపతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. బుధవారం నాగార్జున యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశనికి కోసిరెడ్డి గణేష్ అధ్యక్షత వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా నాగార్జున యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు హైకోర్టు న్యాయవాది మెడబలిమి చలపతి రావును కొసిరెడ్డి గణేష్ సాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైకోర్టు న్యాయవాది చలపతి మాట్లాడుతూ వినోద్ మిశ్రా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డిగణేష్ పేదల పక్షాన పోరాడే వ్యక్తిని కొనియాడారు. ఎంతోమంది నిరుపేదలకు తాను ముందుండి మార్గం చూపే వ్యక్తిని కొనియాడారు. పేద ప్రజలకు గూడు నిర్మించేందుకు ప్రభుత్వ లతో పోరాడి న్యాయస్థానాల ద్వారా ఎంతోమందికి ఇల్లు నిర్మించిన వ్యక్తి అన్నారు. ఎంతోమంది పేద ప్రజలకు కోసిరెడ్డి గణేష్ ద్వారా రాష్ట్ర హై కోర్ట్ నందు భరోసా ఇచ్చారని తెలిపారు.కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఏలేశ్వరం తో పాటు నియోజకవర్గంలో కొన్ని సమస్యలపై అనుకూలంగా తీర్పులు వచ్చాయంటే అది చలపతి వంటి న్యాయవాది కృషి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గండేటి కిషోర్ రెడ్డి ఆనందపాల్ దాడిశెట్టి వీరబాబు గండేటి నాగమణి పాకలపాటీసోమరాజు పలు ప్రజా సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు








ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలో ఎమ్మెల్యే సత్యప్రభ అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.. ఎర్రవరం గ్రామంలో అవి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సత్య ప్రభ, ఆలయం ఎదుట మండల ప్రజాప్రషద్ నిధులైన 20 లక్షల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం తిరుమాలి అడ్డు రోడ్డు నుండి తిరుమాలి గ్రామం వరకు డబ్బే78 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం లింగంపర్తి గ్రామంలో నాబార్డ్ నిధులతో నిర్మించనున్న లింగంపర్తి బితిమ్మాపురం రహదారికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోసాలను



ప్రారంభించారు. రుద్రవరంలో లక్షల రూపాయలతో మరియు సిరిపురంలో పది లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లకు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు.సిరిపురంలో గోశాలను కూడా ప్రారంభించి గోసాల లో ఉన్న పశువులకు ఆహారం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఒక్కరోజే పది కోట్ల రూపాయలు నిధులతో వివిధ అభివృద్ధి పనులను నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

## పంచ భూతాలను కాపాడుకునే మార్గం ప్రకృతి వ్యవసాయం - పీఠాధిపతి - డా॥ఉమర్ ఆలీషా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లాపిఠాపురం ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా పంచ భూతాలను కాపాడుకోవచ్చునని, పంచభూతాలతో కూడిన ప్రకృతిని కాపాడుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుందని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. ఎరువాక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పిఠాపురం, కాకినాడ రోడ్ నందలి నూతన ఆశ్రమ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటుచేసిన సస్యవృద్ధి బీజారోపణోత్సవం కార్యక్రమంలో ఆలీషా మాట్లాడుతూ వ్యవసాయానికి భూమిని సిద్ధం చేసుకునే సమయంలో జరుపుకునే వేడుక ఎరువాక పౌర్ణమి అని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో ఆసక్తి తగ్గిపోతున్న ఈ రైతు పండుగకు ప్రాముఖ్యతను పెంచి రైతులలో వ్యవసాయం పట్ల ప్రేరణ కలిగించడం కోసం ఎరువాక సాగే సాంప్రదాయాన్ని ఎరువాక పౌర్ణమి రోజున గత 6 సంవత్సరాలుగా తమ ఆశ్రమం వద్ద నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆధ్యాత్మిక వ్యవసాయ ప్రక్రియకు స్ఫూర్తి ప్రేరణ కలిగించే విశిష్ట కార్యక్రమమే సస్యవృద్ధి బీజారోపణోత్సవము అని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని అందుకోసం ప్రతి సభ్యుడు మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. నాటే ప్రతి మొక్క ఒక్కో ఆక్సిజన్ సిలిండర్ తో సమానమని తెలిపారు. ఎరువాక పౌర్ణమి సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఎరువాక కార్యక్రమంలో శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ముఖ్య అతిథులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న విశిష్ట రైతులు దారపు రెడ్డి వెంకన్న (ఎల్.అగ్రహారం), దార్లంక సూరిబాబు (మల్లేపల్లి), యాంద్ర చంద్రావతి (రఘుదేవపురం), దాసరి పెద్దనాగేశ్వరరావు (బావాజి పేట), గుళ్ళపల్లి వీరభద్రరావు (ఇసుక పల్లి ఉప్పరగూడెం)లను ఘనంగా సత్కరించారు. తదుపరి పరబ్రహ్మ మొహియద్దీన్ బాద్షా ఆధ్యాత్మిక వ్యవసాయం 2025 పురస్కారాన్నిపశ్చిమగోదావరి జిల్లా చీమలవారి గూడెంనకు చెందిన ఆధ్యాత్మిక ప్రకృతి వ్యవసాయదారుడు, శిక్షకుడు ప్రచారకర్త, చీమల వెంకటేష్ కు అందజేసి పదివేల రూపాయల నగదు పురస్కారాన్ని, జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త

నడింపల్లి రామగోపాల వర్మ డ్రోన్లతో వ్యవసాయం, బహుముఖ ప్రయోజనాలు, డ్రోన్ పైలెట్ శిక్షణ గురించి రైతులకు వివరించారు. అంబాజీపేట హార్టికల్చర్ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతి వివిధ పంటలలో జీవ నియంత్రణ పద్ధతులను గురించి తెలిపారు. ప్రకృతి వ్యవసాయ నిపుణులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ జాయింట్ సెక్రెటరీ వాసంశెట్టి సత్య నారాయణమూర్తి, గోలి సుభాష్, పృథ్వీరాజ్ కఠారి, పొట్రు శశికాంత్ లు సమీకృత ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ ప్రేమికుడు కెప్టెన్ అజ్జరపు మల్లికార్జున రావు, ఎస్సార్ కార్పొరేషన్ మాజీ సీఈవో జి.వి.కృష్ణంరాజులు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం గురించి తెలిపారు. తదుపరి ముఖ్య అతిథులను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తదుపరి విశిష్ట రైతులు, పురస్కార గ్రహీత, ముఖ్య అతిథులు పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషాను ఘనంగా సత్కరించి పర్యావరణ పరిరక్షణ కొరకు పీఠాధిపతి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు ఎ.వి.వి. సత్యనారాయణ, ఎన్.టి వి.ప్రసాద్ వర్మ, పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, అహ్మద్ ఆలీషా, హుస్సేన్ షా, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, కోరుపల్లి అప్పలస్వామి పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో ఎమ్మెల్యే సత్య ప్రభ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు





ప్రత్తిపాడు మండలంలో ఎమ్మెల్యే సత్యప్రభ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం ప్రారంభోత్స వాలు శంకుస్థాపనలు నిర్వహించారు.ప్రతిపాడులో 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకి కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. అనంతరం రాచపల్లి అడ్డరోడ్డు వద్ద వ్యవసాయ క్షేత్రంలో జిల్లా వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు . వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు చల్లి, నాగలి చేత పట్టి పొలం దున్ని , ఏరువాక పౌర్ణమి కార్యక్రమం ప్రారంభించారు .అక్కడే వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన విత్తనాల ప్రదర్శనను తిలకించారు. లబ్ధిదారులకు విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు.. అనంతరం ధర్మవరం గ్రామంలో 36 లక్షల రూపాయలతో నిర్మించిన మూడు అంగన్వాడీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజవర్గంలో ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామని అన్నారు. ఈరోజు కూడా సుమారు 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. సిసి రోడ్లు బిటి రోడ్లు. అంగన్వాడి భవనాలు.గోశాలల నిర్మాణాలు భారీ సంఖ్యలో చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు అధికారులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన: నాట్య గురువు బాబు బాలాజీ

ధర్మవరం, ప్రజా భూమి



పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఆర్డీవో మహేష్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువు బాబు బాలాజీ ఆధ్వర్యంలో 15 మంది శిష్య బృందం యోగా నాట్యమును ప్రదర్శించారు.ఈ నాట్య ప్రదర్శనలో యోగా వల్ల ఉపయోగాలు, పాటలోనే యోగ వివిధ భంగిమలు చేసిన వైనం మంత్రి సత్య కుమార్ యాదవ్, చిలక మధుసూదన్ రెడ్డి,అధికారులతో పాటు అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కలెక్టరు, జాయింట్ కలెక్టర్, మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి తో ప్రశంసలు అందుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను నాట్య రూపంలో ప్రదర్శించడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలుపుతూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రామలాలిత్యా వారి శిష్య బృందం పాల్గొన్నారు

# ఎం జె పి గురుకుల పాఠశాలలో షైనింగ్ స్టార్ విద్యార్థికి సత్కారం.

ప్రజా భూమి,లేపాక్షి



లేపాక్షి మండల కేంద్రానికి సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 578 మార్కులు సాధించిన జనార్ధన్ అనే విద్యార్థిని ప్రిన్సిపల్ సుందర్రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. సోమవారం కొత్తచెరువులోని వెంకటేశ్వర కళ్యాణమండపంలో షైనింగ్ స్టార్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లేపాక్షి ఎంజెపి విద్యార్థి జనార్ధన్ కు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా 20 వేల రూపాయల చెక్కుతోపాటు మెమెంటోను అందుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం లేపాక్షి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థి జనార్ధన్ ను ప్రిన్సిపాల్ సుందర రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపకులు జయసింహ నాయుడు, అసిస్టెంట్ ప్రిన్సిపల్ చందన, ఉపాధ్యాయులు రాజేష్, నిర్వాహకులు ముస్తఫా లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పులమతిలో గోకులం షెడ్, నీటి తొట్టె ప్రారంభం

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని పులమతి గ్రామంలో బుధవారం గోకులం షెడ్డు తో పాటు నీటి తొట్టెను టిడిపి కన్వీనర్ అభిలాష్, సీనియర్ టిడిపి నాయకులు మారుతి ప్రసాద్, అశ్వత్థ నారాయణలు ప్రారంభించారు. ఎన్డీఏ ప్రభుత్వం పాడి రైతులకు గోకులం షెడ్లను మంజూరు చేసింది. గోకులం షెడ్డు నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2.30 లక్షలను మంజూరు చేయగా అందులో 10 శాతం రైతుల వాటా ఉంది. పులమతిలో గోకులం షెడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇందులో భాగంగా గోకులం షెడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గోకులం షెడ్డు నిర్మాణానికి చేసిన కృషి ఎనలేనిదన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లోనూ పశువులు తదితర జంతువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం హర్షదాయకం అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొటిపన్న, సర్పంచ్భర్త నారాయణ, నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సమాజ స్థాపనే జన విజ్ఞాన వేదిక లక్ష్యం

## -జెవివి సభ్యత్వ నమోదు గోడపత్రిక విడుదల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శాస్త్రీయ సమాజ స్థాపన కోసం జనవిజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్ ఈటి రామ్మూర్తి, పి. రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పీపుల్స్ క్లినిక్ ఆవరణలో జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనవిజ్ఞాన వేదిక సామాన్య ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. అదే విధంగా ఓవైపు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ మరోవైపు ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కారాలను చూపించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించడం, సత్యాన్వేషణ, విశ్వశాంతి, దేశాభివృద్ధికి కృషి చేయడం, పర్యావరణ పరిరక్షణ జాగృతి వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు జనన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నట్లు చెప్పారు. మేధావులు, విజ్ఞానవంతులు జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి సమాజాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జన విజ్ఞాన వేదిక సభ్యులు ప్రమీల, నారాయణస్వామి, ఉగ్రప్ప, అబ్దుల్ హక్, రియాజ్ ఖాన్, వెంకటలక్ష్మి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

ప్రజాభూమి, హిందూపురం టౌన్




స్నేహమేరా జీవితం.. స్నేహమేరా సార్థకం.. అంటూ యస్. డి. జి. యస్. కళాశాలలో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక బుధవారం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు ఆనాటి మధురస్మృతులు ఆత్మీయ కలయికతో నెమరువేసుకున్నారు. ఎక్కడెక్కడో రిటైర్డ్ అయినా అందరూ ఒకచోట చేరి చిన్ననాటి తీపి గుర్తులు గుర్తుకు తెచ్చుకొని ఆనందంతో అక్కున చేర్చుకొని ఆలింగనం చేసుకున్నారు. వారు తిరిగిన ప్రాంతాలు, చేసిన అల్లరి, ఆడిన ఆటలు, పాటలు చదువునేర్పిన ఉపాధ్యాయులు , చదివి చేసిన ఉద్యోగాలు, పిల్లల చదువులు వారి పిల్లల చదువులు ఆనాటి హృదయాల ఆనంద గీతం ఇదేలే ఇదేలే అంటూ తమ మధురమైన స్నేహాన్ని తీపి గుర్తులను ఒకరికొకరు పంచుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో దేవాంగం శంకరప్ప, సత్యనారాయణ, ఆనంద రెడ్డి, ధనలక్ష్మి శ్రీనివాసులు, అనంతరామ్, రమేష్, సుందర మూర్తి, మహీధర్ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేసిన దేవాంగం శంకరప్ప, సత్యనారాయణ, ఆనంద రెడ్డికి మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాగునీటి మోటార్లు, నీటి పైపులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంలో భాగంగా ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన విద్యుత్ మోటార్లు, పైపులను బుధవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పరిశీలించారు. హిందూపురం నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే బాలకృష్ణ గతంలో కరవు నిధులను ఉన్నత అధికారులతో మాట్లాడి మంజూరు చేయించారు. తద్వారా నీటి సమస్య పరిష్కారం కోసం కొత్త మోటార్లు, పైపులు, వాల్వులు సామాగ్రి మున్సిపాలిటీకి రాగా వాటి నాణ్యత, తదితర అంశాలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో చాలా ప్రాంతాల్లో పైప్ లైన్ వసతి లేక నీటి సరఫరా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ నిధుల ద్వారా వచ్చిన పైపులను ఆయా వార్డులలో పైప్ లైన్ వేయించి నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ దస్తగిరి, ఏఈ జనార్ధన్ ఫీట్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి వైపునకు అడుగులేస్తున్నాం: రూ.2 కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## అనంతలో రూ.30 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్న ఎమ్మెల్యే

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



ఒక ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో సుమారు 2 కోట్ల రూపాయలతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. నగరంలోని 80 ఫీట్ రోడ్డు మార్గంలో కోటి రూపాయల జడ్పీ నిధులతో అయ్యప్పస్వామి ఆలయం వరకు నూతన రోడ్డు ప్రారంభోత్సవం, రుద్రంపేట పంచాయతీలోని సవేరా ఆసుపత్రి వద్ద రూ 50 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భైరవ నగర్ ఎక్స్ టెన్షన్ లో 50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణాలను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, ఈ ఏడాది కాలంలోనే 36 వేల కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఒక అనంతపురం నగరంలోని ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని దగ్గుపాటి అన్నారు. ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందిస్తున్నామని, అలాగే 16ఎం.ఎల్.డి. వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తైందని, దాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 50కోట్ల రూపాయల మున్సిపల్ నిధులతో రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

**ఐదేళ్లలో అధ్వాన్నంగా మార్చారు**

నగరంలో గత ఐదేళ్లలో పార్కులను అధ్వాన్నంగా మార్చారని, వాటిని కూడా పూర్తిగా మార్చివేస్తున్నామన్నారు. సూర్య ఘర్ పేరుతో సోలార్ పవర్ ఇంటింటికీ అందించే విధంగా, అలాగే రైతులకు సోలార్ మోటార్లు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారన్నారు. ఇంకా నాలుగేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయబోతున్నామని, ఏపీని ప్రపంచ పటంలో రోల్ మోడల్ గా మారుస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన డీఎస్పీ-సాంకేతిక పరిజ్ఞానంతో ఆచూకీ గుర్తింపు

## -అభినందించిన ఎస్పీ
## -కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యాపారంలో నష్టం రావడం, అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యకు సిద్ధపడ్డ ఓ వ్యక్తి ప్రాణాలను హిందూపురం డీఎస్పీ వికే మహేష్ సాంకేతిక పరిజ్ఞానంతో ఆ వ్యక్తి ఎక్కడ ఉన్నాడో ఆచూకీ గుర్తించి ప్రాణాలు కాపాడిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం పట్టణంలోని విద్యానగర్ కు చెందిన త్యాగరాజు అనే వ్యక్తి కర్ణాటక బ్యాంకు నందు గోల్డ్ అప్రైజర్ గా పని చేస్తున్నాడు. ఇతను మూడు నెలల క్రితం హిందూపురంలో తెలిసిన వారి వద్ద, ఫైనాన్స్



కంపెనీల్లో రూ.15 లక్షల దాకా అప్పులు చేసి మామిడి తోటలు కొనుగోలు చేశాడు. అయితే వివిధ కారణాల వల్ల కొనుగోలు చేసిన తోటల ద్వారా కనీసం పెట్టుబడులు రాకపోగా నష్టం రావడంతో చేసిన అప్పులు తిరిగి చెల్లించలేక, పరువు పోతుందన్న ఆలోచనతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని వీడియో తీసి వాళ్ళ సోదరుడికి వీడియో పంపించారు. ఈ వీడియో చూసిన అన్న వెంటనే వీటిని హిందూపురం డి.ఎస్.పి కె.వి మహేష్ కు పంపారు . వెంటనే స్పందించిన డీఎస్పీ అప్రమత్తమై ఈ విషయాన్ని టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, వన్ టౌన్ ఎస్ఐ శ్రీధర్ లకు సమాచారం అందించారు. దీంతో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా త్యాగరాజు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. వెంటనే సిఐ,ఎస్ఐ తమ సిబ్బందితో వెళ్లి, ఆత్మహత్య చేసుకోకుండా ఆపగలిగి పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు సిఐ కరీం తెలిపారు. సకాలంలో స్పందించి కుటుంబ యజమాని ప్రాణాలు కాపాడటం పట్ల కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓ నిండు ప్రాణాన్ని కాపాడటంలో స్పందించిన డీఎస్పీ కెవి మహేష్, సిఐ అబ్దుల్ కరీం, ఎస్సై శ్రీధర్ తదితర పోలీసు సిబ్బందిని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న అభినందించారు.

# యోగాసానాలు చేస్తూ ఆకట్టుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



## ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమానికి హాజరు అధికారులు, విద్యార్థులు, యువతతో కలిసి యోగా చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, అనంతపురము

వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొని, యోగాపై అందరికీ అవగాహన కల్పించేలా యోగాసానాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరు కాగా, అధికారులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛాగాసంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరితో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, యువత గంజాయి, ఇతర డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం యోగా ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈ నెల 21న విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోదీ వస్తున్నారని, 3 లక్షల మందితో యోగా చేసి ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసేలా చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆర్డీటీలో కూడా ఈనెల 21న 5వేల మందితో యోగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# అనంతపురంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ "డిమాండ్స్ డే"

## - అక్రిడిటేషన్లు, ఆరోగ్య భీమా, ఉచిత విద్య, పెన్షన్ తదితర డిమాండ్లు పరిష్కరించాలని ఆందోళన

ప్రజాభూమి, అనంతపురము

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో బుధవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీ డబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన చేశారు. జర్నలిస్టులు కోరుతున్న అక్రిడిటేషన్లు, ఆరోగ్య భీమా, ఉచిత విద్య, పెన్షన్ తదితరాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పని చేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు 3 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణం, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సమస్యలపై ఆ సంఘం నాయకులతో కలిసి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అన్ని పత్రికలు, టీవీ ఛానల్స్‌కు చెందిన జర్నలిస్టులు "డిమాండ్స్ డే లో పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ అధికారి ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లు జర్నలిస్టులు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని.. ఎన్నికల ముందు ప్రతి రాజకీయ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడం తప్ప.. ఎక్కడా నెరవేర్చింది లేదన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు కూడా కూటమి జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అందుకే ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో పని చేసే ప్రతి వర్కింగ్ జర్నలిస్టుగా ముందుగా ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏడాది కాలంగా అక్రిడిటేషన్ లు కూడా మంజూరు చేయలేదన్నారు. అక్రిడిటేషన్లతో పాటు సంస్థల నుంచి గుర్తింపు కార్డులు, ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య బీమా వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఏపీ డబ్ల్యు జె ఎఫ్ దశల వారీగా ఉద్యమాలు చేస్తుందని రేపటి రామాంజినేయులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జయప్రకాష్, నాగభూషణ్ , వేణుగోపాల్, నాయుడు, శ్రీరాములు, సూర్య, రామాంజనేయులు, శ్రీనివాసులు, జగదీశ్, కేశవ, రవీంద్ర, ఉపేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# "అనంత" జిల్లా సమాచార శాఖలో బదిలీలు

ప్రజాభూమి, అనంతపురము

సమాచార పౌర సంబంధాల శాఖ(ఐ అండ్ పీఆర్)లో బదిలీలు ముగిసాయి. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమన్షు శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అనంతపురంలోని సమాచార శాఖలో పని చేస్తున్న డిప్యూటీ ఈ.ఐ.ఈ/డీ.ఐ.పీ.ఆర్.ఓ గురుస్వామి చెట్టి, డీ.పీ.ఆర్.ఓ రమేష్ బాబులను తిరుపతికి బదిలీ చేశారు. వీరి స్థానాల్లో తిరుపతి నుంచి డీ.ఐ.పీ.ఆర్.ఓ.

ఎ.బాలకొండయ్య, చిత్తూరు నుంచి పి.వెంకటరమణ ఏపీఓగా అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లాలో ఏ.పీ.ఆర్.ఓ.గా పని చేస్తున్న వై.ఫక్రుద్దీన్ తిరిగి అనంతపురానికి రానున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఏపీఆర్ఓ హరినాథ్ నాయక్ ను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపికపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- ప్రతిష్టాత్మక పీ 4 కార్యక్రమం అమలుకు పటిష్ట సమన్వయం అవసరం
- ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించండి
- చిన్న రైతులను పేదరికం నుంచి బయటపడేలా ఉద్యాన పంటలు తోడ్పాటు
- మునగాకు డిమాండ్ కారణంగా పంట సాగుకు రైతులను ప్రోత్సహించాలి
- ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన పీ4 కార్యక్రమం అమలుకు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల ఎంపికపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎంపీడీవోలను ఆదేశించారు.కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఎంపీడీవోలతో పీ4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ భాగస్వామ్యం) విధానం అమల్లో ప్రగతితో పాటు జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు, పథకం అనుసంధానంతో చేపడుతున్న పనుల్లో పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల అమలుకు అధికారులు కృషిచేయాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి జిల్లాలో 2025-26కు గాను 80 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 27.99 లక్షల పనిదినాలు పూర్తయ్యాయని.. గ్రామం, మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని స్పష్టం చేశారు. కేంద్రం ప్రకటించిన కనీస వేతనం రూ. 307 ఉపాధి హామీ శ్రామికులకు లభించేలా పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న పంట కుంటలు, ఉద్యాన పంటల సాగుపైనా సమీక్షించి, లక్ష్యాలను చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

**ఉద్యాన పంటల దిశగా రైతులను ప్రోత్సహించండి:** 2025-26లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయతీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని.. యుద్ధప్రాతిపదికన రైతులను ప్రోత్సహించి, సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు వల్ల చిన్న రైతులు పేదరికం నుంచి బయటపడేందుకు వీలవుతుందని, అధిక ఆదాయం లభిస్తుందన్నారు. మునగాకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో పంట సాగుకు కూడా రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.

**కంపోస్టు పిట్‌లతో బహుళ ప్రయోజనాలు:**

పారిశుద్ధ్యం సమస్యకు చెక్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బహుళ ప్రయోజనాలున్న సేంద్రియ ఎరువుల గుంతల (కంపోస్టు పిట్) నిర్మాణ పనుల ప్రారంభానికి ఈ నెలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సేంద్రియ ఎరువుల గుంతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో తొలివిడత మంజూరైన 16 వేల గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కంపోస్టు పిట్‌లతో సరైన విధానంలో వివిధ వ్యర్థాలు పూర్తిస్థాయి సేంద్రియ ఎరువుగా మారుతుందని, వీటిని మనం రసాయన ఎరువుల జోలికి పోకుండా ఆరోగ్యకరంగా ఎరువును మిద్దె తోటలకు, పొలాలకు ఉపయోగించుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము పాల్గొన్నారు.

ప్రజాభూమి



# చమర్తి ని సన్మానించిన ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్ళు

## ఒంటిమిట్టలో టిడిపి బలోపేతానికి కలిసికట్టుగా పని చేస్తాం,,,

## గజమాలతో చమర్తికి ఘన సన్మానం,,,

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్మోహన్ రాజును ఒంటిమిట్ట టిడిపి నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట టిడిపి నాయకులను చమర్తి ఆత్మీయంగా పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో టిడిపి నాయకులంతా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, సమస్యల పరిష్కారానికి కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండడానికి తమ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కలసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చమర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి నాయకత్వంలో పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కరెంటు రమణ, బొబ్బిలి రాయుడు, వెంకటయ్య, వెంకటసుబ్బయ్య, పత్తి సుబ్బరాయుడు, వెంకటరమణ, రామాంజనేయులు, రామసుబ్బయ్య, శ్రీనివాసులు, రామ సుబ్బారెడ్డి, చంద్రపాల్, నరసింహ, వీరాంజనేయులు, విష్ణు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిజనవాడలోని మురికి కాలువలు శుభ్రం చేయాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల కేంద్రమైన ఒంటిమిట్ట హరిజనవాడలోని మురికి కాలువలు వాసనను భరించలేకున్నారు మున్సిపాలిటీ, పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకుని మురికి కాలువలను శుభ్రం చేయాలని హరిజనవాడ ప్రజలు కోరుతున్నారు అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితుల్లో డెంగ్యూ మలేరియా వంటి విష జ్వరాలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది...ఎందుకంటే మురికి కాలువల్లో మురుగు నీరు వలన దోమలు ఉత్పత్తి చెంది వాటి బారిన పెద్దలు పిల్లలు పడే అవకాశం ఉంటుంది పంచాయతీ అధికారులు స్పందించి మురుగు నీరు తొలగింపుకు చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించిన వారు అవుతారు మురికి కాలువల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# గీతా మందిరంలో భాగవత అధ్యాయన కార్యక్రమం





ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణ లోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న గీత మందిరంలో బుధవారం భాగవత అధ్యయన కార్యక్రమాలను భాగవత పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా జేష్ఠ మాసం పౌర్ణమి సందర్భంగా పులివెందులలోగీతా మందిరము లో భగవద్గీత 13వ అధ్యాయం క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగం ప్రవ చించడం జరిగినది. ఈ భాగవత కార్యక్రమాలను నార్పల బయన్న,నారాయణప్ప భాగవత పండితు ల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం కమిటీ సభ్యులు అధ్యక్షులు తేరా పుల్లారెడ్డి కార్యదర్శి చిన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మనిషికి ఆరోగ్యం

ప్రజాభూమి, పులివెందుల



యోగా చేయడం వల్ల మనిషి ఆరోగ్యంగా జీవించ వచ్చు అని యోగా గురువు వెంకట రామిరెడ్డి అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి మనుగడకు యోగా అవసరం అని తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి నడవ డిక,సంపూర్ణ ఆరోగ్యం ఒక యోగాతోనే సాధ్యమని ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చు అన్నారు. మున్సిపల్ కార్యాలయం లో ఉచిత యోగా శిక్షణకు విశేష స్పందన లభించిం దని, యువకులతో పాటు వృద్ధులు కూడా వచ్చి ఉచిత శిక్షణకు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

# దివ్యాంగులకు గృహోపకరణాల పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



దివంగత డాక్టర్ వైయస్ పురుషోత్తమరెడ్డి కుమా రుడు మైకేల్ సత్యానందరెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని పురుషోత్తమరెడ్డి పెద్ద కుమారు డు డా. వైయస్ సత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో గల వికలాంగు ల కమ్యూనిటీ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగు లకు గృహోపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు అందజేశారు. వికలాం గులకు మైఖేల్ జ్ఞాపకార్థం సేవాకార్యక్రమం చేపట్టి, చేయూతనందించిన కడప డాక్టర్ సత్యానందరెడ్డి, ఫిలిప్, బ్రదర్ రఘుకర్ తదితరులకు ఏపీ దివ్యాం గుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బ్రదర్ రఘుకర్, కార్యదర్శి సునీల్, వాల్మీకి సంఘం నాయకులు అంబక పల్లె బాలుడు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు చెంతకు చేర్చిన పోలీసులు

ప్రజాభూమి, పులివెందుల



తప్పిపోయిన గగన్( 7) అనే బాలుడుని పోలీసు లు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. పులివెందుల పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలో ఉన్న సుబ్బరాయుడు,అక్షర ల కుమారుడు గగన్ ఇంటి నుంచి తప్పిపోయి రోడ్డులో తిరుగుతుండడంతో ఇది గమనించిన స్థానికులు పోలీస్ స్టేషన్లో అప్పజెప్పారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టి గగన్ ను తల్లిదండ్రులకు అప్పచెప్పారు. గగన్ మానసిక వికలాంగుడు అని వారు పోలీసులకు చెప్పారు తమ కుమారుడిని అప్పగించిన పోలీసు లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజంపేట రైల్వే స్టేషన్లో అట్టహాసంగా హజరత్ నిజాముద్దీన్ స్టాపింగ్

## రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ నాయకులు హాజరు

ప్రజాభూమి ఒంటిమిట్ట:





రాజంపేట రైల్వే స్టేషన్లో బుధవారం అట్టహాసంగా తిరుపతి – హజరత్ నిజాముద్దీన్ (ఆంధ్ర సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్) రైలును స్థాపింగు కార్యక్రమం నిర్వహించారు. గుంతకల్లు రైల్వే డిఆర్ఎం సెలవు పై ఉండటంతో గుంటూరు రైల్వే డిఆర్ఎం సుధీష్ణ సేన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆమె ప్రత్యేక రైలులో బుధవారం రాజంపేట రైల్వే స్టేషన్ కు చేరుకున్నారు. ఇక్కడ ఆమెకు రైల్వే అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో రాష్ట్ర క్రీడలు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ తిరుపతి – హజ్రత్ నిజాముద్దీన్ రైలు స్టాంపింగ్ ను జెండా వూపి ప్రారంభించారు. ఈయన రాజంపేట రైల్వే స్టేషన్ కు రాగానే రైల్వే అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు చమర్థి జగన్మోహన్ రాజు, అన్నమయ్య జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, నంద్యాల ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు, మరోపక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైల్వే ఉన్నతాధికారులు, స్థానికులు తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, రైల్వే ప్రయాణికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు డిఆర్ఎం సుధీష్ణ సేన్ మాట్లాడుతూ రాజంపేటను మొదటి విడతగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మరో విడత కూడా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాజంపేట నుంచి దేశ రాజధానికి వెళ్లేందుకు తిరుపతి – హజరత్ నిజాముద్దీన్ ద్వారా సులభతరం మవుతుందని అన్నారు. రాష్ట్ర యువజన, క్రీడలు, రవాణా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కూటమి ప్రభుత్వం దక్షిణ భారతదేశ రైల్వే లకు మహర్దశను ప్రసాదించిందని చెప్పారు. గతంలో ఉత్తరాదిలో మాత్రమే రైల్వే అభివృద్ధి చెందేవనే అపవాదు ఉండేదని, ఇప్పుడు ప్రధాని ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో కూడా రైల్వేలను అభివృద్ధి పరుస్తోందని చెప్పారు. ప్రముఖ పర్యాటక , ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి రైల్వే స్టేషన్ ను విమానాశ్రయం విధానంలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాజంపేట రైల్వే స్టేషన్ కూడా అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ రైల్వేస్టేషన్లో రాజధానికి వెళ్లేందుకు తిరుపతి – హజరత్ నిజాముద్దీన్ రైలుకు స్థాపించిన ఇవ్వడం ఆనందదాయకమని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల కడప నుంచి రాయచోటి, మదనపల్లె మీదుగా బెంగళూరు కు రైల్వే లైన్ నిర్మిస్తారని అన్నారు. ఇందువల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# ఆక్రమణకు గురైన స్థలాన్ని విముక్తి కలిగించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## స్మశాన స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం






బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం లోని పోలేరమ్మ గుడి సమీపంలో ఉన్న స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్నారు అనే విషయంపై మంగళవారం బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్ స్థానిక ఎమ్మార్వో రాజానరసింహం కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఇతర సిబ్బందితో కలిసి పది ఎకరాల ఐదు సెంట్లు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గత 25 ఏళ్లుగా పొలం చేసుకుంటున్న పొలం యజమానికి లెక్కల ఈశ్వర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిఓ ను కలిసి వినతి పత్రం తోపాటు తమ దగ్గర ఉన్న ఆధారాలను ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించి లోక్ అదాలత్ లో కేసు ఉందని అలాగే మీకు ఎటువంటి ఆధారాలు లేవని రికార్డుల్లో ప్రభుత్వ భూమి గా ఉందని వారికి చెప్పారు. మీకు ఇంకొక అవకాశం ఇస్తున్నామని ఈ గడువులోగా మీ దగ్గర ఏమేమి అధారాలు ఉన్నాయో ఆధారాలు అన్నింటిని తీసుకొని ఆర్డీవో కార్యాలయానికి రావాలని ఆయన భూమి యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు ఇతర సిబ్బంది తోపాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి అదే సందర్భంలో స్థానికంగా ఉన్న ప్రజలు కూడా ఆర్థిఓ కు స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్నారని త్వరగా కొలతలు వేసి ఆ భూమిని వేరుచేసి, స్మశానానికి కేటాయించాలని అర్ధవో కు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో పనులను నిలిపిన భూమి అక్రమించు కున్న వారు మరుసటి రోజు ఉదయం అధికారులు, మరియు పోలీస్ వారి సహాయంతో దగ్గర ఉండి ఆక్రమణకు గురైన స్మశాన స్థలాన్ని ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో విముక్తి కలిగించడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఆక్రమణకు గురైన స్మశాన స్థలానికి గ్రామస్తులు మరియు అధికారులు కూడా తోడు కావడంతో ఈనాటికి స్మశాన స్థలం ఆక్రమణల నుంచి ఎట్టకేలకు విముక్తి కలిగింది. మండల కేంద్రంలోని కందిమల్లాయపల్లె గ్రామానికి చెందిన స్మశాన స్థలంలో అభివృద్ధిలో భాగంగా జేసిఎస్ఎస్ (జన చైతన్య సమగ్రాభివృద్ధి సంఘం) ఆధ్వర్యంలో వెయ్యి చెట్లను నాటేందుకు మేము సిద్ధంగా ఉన్నట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిప్పన బ్రహ్మయ్య తెలియజేశారు. ఇలాగే మన స్మశాన స్థలాన్ని మనమే అభివృద్ధి చేసు కొనుటకు దాతలు ముందుకు వచ్చి స్మశాన అభివృద్ధికి తోడ్పడాలనీ, మరియు ఈ కార్యక్రమం సజావుగా సాగడానికి పాలు పంచుకున్న ప్రతి ఒక్క అధికారికి, మరియు ముందుండి నడిపించిన కారకులకు అందరికి బ్రహ్మంగారి మఠం లో వున్న ప్రతి ఒక్క సమాజం తరపున కృతజ్ఞతలు తెలియ చేసిన మఠం ప్రజలు.

# ప్రతిభ అవార్డులు సాధించిన శ్రీ సాయి భారతి హై స్కూల్ విద్యార్థులకు అభినందనలు

## భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకునేందుకు ఈ అవార్డులు ప్రేరణను ఇచ్చాయి - విద్యార్థులు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలకి చెందిన పదవ తరగతి విద్యార్థినులు కత్తి రెడ్డి విహారిక, సయ్యద్ హఫ్స సుల్తానాలు అత్యుత్తమ మార్కులు సాధించి "షైనింగ్ స్టార్స్" ప్రతిభా అవార్డులు పొందిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారికి అభినందనలు తెలియజేశారు. అవార్డులకు ఎంపికైన విద్యార్థులు సోమవారం రోజున కడపలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అనంతరం బుధవారం పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వారిని ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామతులసి మాట్లాడుతూ:"మా పిల్లలు అందరూ తక్కువ వనరుల మధ్య ఎంతో కష్టపడి చదువుకుంటున్నారు. వారు ఈ స్థాయికి ఎదగడం మా పాఠశాలకి గర్వకారణం. వీరి విజయాలు మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి. ప్రభుత్వం అందించిన ప్రతిభ అవార్డు వారికి మరింత ముందుకు నడిపే బలమైన మెట్టు అవుతుంది" అని పేర్కొన్నారు. ప్ర ధా నో పా ధ్యా య ు ు డ ు స ు బ్బ ం ా వ ు య ు ్య మాట్లాడుతూ"విహారిక, హఫ్స సుల్తానా ఇద్దరూ ఇష్టంతో కష్టపడి పదిలో ఉత్తమ మార్కులు సాధించి ఈ అవార్డును అందుకున్నారు. వీరి విజయానికి ఉపాధ్యాయుల సహకారం, తల్లిదండ్రుల ఆదరణ కూడా కారణం. వారు జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ , శ్రీమతి పద్మ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు విద్యార్థుల నైపుణ్యాల పట్ల ప్రశంసలు కురిపిస్తూ, మరిన్ని విద్యారంగ పురస్కారాల కోసం ప్రేరణ ఇచ్చారు. విహారిక, హఫ్స సుల్తానా లు తమ విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, "మా ఉపాధ్యాయులు ఎప్పటికీ మాకు మార్గదర్శకులు. ఈ అవార్డు మాకు చాలా గొప్ప ప్రోత్సాహం. భవిష్యత్తులో మా కలలు నెరవేర్చుకునేందుకు ఇటువంటి అవార్డులు ప్రేరణను ఇస్తాయి." అని చెప్పారు.

# పులివెందులను అభివృద్ధి పథంలో నడిపిస్తాం :పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులను ప్రగతి పథంలో నిలబెట్టేందుకు తమ వంతు కృషి చేస్తామని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి( బీటెక్ రవి) పేర్కొన్నారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వీజే ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా చేపట్టిన, చేపట్ట బోయే అభివృద్ధి పనులకు సంబంధించి నియోజ కవర్గంలోని అన్ని శాఖల అధికారులు, తెలుగుదే శం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సువర్ణ పాలన – స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నూతన ప్రభుత్వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, లతా రెడ్డి, పార్థసారధి రెడ్డి, మహబూబ్ బాషా,అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి,బిజెపి నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, భాను ప్రకాష్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన కార్యక్ర మాన్ని నిర్వహించి, కార్యక్రమాన్ని ఆరంభించారు. అనంతరం అధికారులు నియోజకవర్గంలో చేపట్టిన చేపట్టబోయే పనుల వివరాలను వాటికి సంబంధిం చిన బడ్జెట్ను వివరించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజ కవర్గంలో చేపట్టబోయే, చేపట్టిన పనుల గురించి అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఏడు వేలు కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు ఖర్చుపెట్టిన అవి ఏమాత్రం ప్రజలకు ఉపయోగకరంగా లేదని, కేవలం దోచుకొని దాచు కునేందుకు మాత్రమే ఉపయోగపడ్డాయి. రింగ్ రోడ్డు చుట్టూ వైఎస్ఆర్ విగ్రహాల ఏర్పాటుకే దాదాపు 200 కోట్లు ప్రజల సొమ్మును వృధా చేశా రన్నారు . చంద్రబాబు విజన్, జగన్ విజన్ చాలా వేరని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రజలు చేపలు రొయ్యలు తినడం ఒక కలగా భావించారని, అది జగన్మోహన్ రెడ్డి విజన్ అని ఆయన అన్నా రు. 2047 సంవత్సరానికి అంతా రాష్ట్రం అభివృద్ధి చెందాలనదే చంద్రబాబు విజన్ అన్నారు. ఎన్నికల హామీల లో భాగంగా చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తున్నారని ఇప్పటికే 4000 రూపాయల పింఛను,ఉచిత గ్యాస్ సిలిం డర్లు అందించడం జరిగిందన్నారు. తల్లికి వందనం పేరుతో రాబోయే కాలంలో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున చంద్రబాబు ప్రభుత్వం అందియడం జరుగుతుందన్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్న పులివెందుల లలో ఇప్పటికీ ప్రజలకు ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. పులివెందు లను ప్రగతి పథంలో నిలిపేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా పులివెందుల మున్సిపాలిటీలో నేటి నుంచి ప్రతిరోజు నీటి సరఫరా,అలాగే నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి ప్రతిరోజు నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపా రు. త్వరలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పులివెందుల పర్యటనకు విచ్చేస్తున్నారని పులివెందులలో చేపట్టబోయే అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ముఖ్యంగా వేముల మండలంలో యురేనియం వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గర్భవతులకు గర్భస్రావం కూడా అవుతుందని తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని కూడా పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి యురేనియం బాధితుల సమస్య లను పరిష్కరిస్తామన్నారు. అలాగే మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాలను తొలగించిన వైకాపా నాయకులపై పోలీసులు చర్యలు తీసుకున్నారే తప్ప తాము అక్రమ కేసులు బనాయించలేదని ఆయన గుర్తు చేశారు. నియోజ కవర్గంలో ఏ వైసీపీ నాయకులకైనా తాము ఇబ్బంది పెట్టామేమో చెప్పాలని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికలలో పులివెందులలో టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామన్నారు. చివరగా బిజెపి నాయకులు వంగల శశి భూషణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టా రు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చిన్నయ్య, తహసిల్దా ర్ నజీర్ అహ్మద్,కమిషనర్ రాముడు నియోజక వర్గంలోని అధికారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## జగన్ కు జననీరాజనం,ఇక కూటమి పతనం తప్పదు - వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినం జనం తండోపతండాలుగా తరలి వస్తున్నారని, ఇది కూటమి సర్కార్ పతనానికి నిదర్శనమని వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు తాజాగా పొగాకు రైతన్నలకు అండగా జగనన్న పోరు బాట మద్దతుగా పొద్దిలికి వచ్చిన వైయస్ జగన్ ను కలిసేందుకు జనం స్వతంత్రంగా తండొపతండాలుగా తరలిరావడమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి పాలన ఏడాది లోపు జనంలో ఇంతగా వ్యతిరేకత కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు జగనన్న పాలన కచ్చితంగా వస్తుందని రాష్ట్రంలో కూటమి పాలనతో నష్టపోతున్న ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు. కూటమి పాలన వద్దు వై,యస్ జగన్ పాలన మళ్లీరావాలనిజనంకోరుకొంటున్నారని ఆయన తెలిపారు. ఇందుకు జగన్ వచ్చిన చోట ప్రజలు పెద్ద ఎత్తున్న తరలిరావడమే నిదర్శనమన్నారు. ఎన్నికలు ఎపుడొచ్చినా వైసీపీ గెలవడం ఖాయమని, మరోసారి సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన జిల్లా అధ్యక్షులు బుచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్ అన్నా రాంబాబుకు మార్కాపురం మాజీ ఎమ్మెల్యేజంకెవెంకట రెడ్డికి ప్రజా ప్రతినిధులకునాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం సంవత్సరమైన సందర్భంగా బైక్ ర్యాలీ

### జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఉమ్మడి కాశీనాథ్ వెల్లడి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఏడాది క్రితం జూన్ 12వ తేదీన రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరియు కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తేదీ 12/06/2025న ఉదయం 09:00 గంటలకు మార్కాపురం పట్టణం తర్లుపాడు రోడ్డులో గల అల్లూరి పోలేరమ్మతల్లి దేవస్థానం నుండి సప్తగిరి లాడ్జ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడును. కావున ఈ బైక్ ర్యాలీకి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ తమ బైకులతో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది

## మార్కాపురం మున్సిపల్ చైర్మన్ పదవిని కోల్పోయిన వైసీపి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి కృష్ణపై మున్సిపల్ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. ఈ అవిశ్వాస తీర్మానానికి ప్రకాశం జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు పర్యవేక్షకులుగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల మే 12వ తేదీన 24 మంది సభ్యులతో కూడిన అవిశ్వాస తీర్మానం కొరకు విజ్ఞాపన పత్రాన్ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా కి ఇవ్వడం జరిగింది. సభ్యుల సంతకాలు పరిశీలించిన అనంతరం జూన్ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు సమావేశాన్ని నిర్ణయించడం జరిగిందని, అయితే ఈరోజు 11 గంటలకు 30 నిమిషాల వరకు కూడా సభ్యులు రాకపోవడంతో సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగిందని సభ్యులందరూ హాజరైనరని అందులో 19 అవిశ్వాస తీర్మాన్ని అనుకూలంగా చేతులెత్తారని కాబట్టి అవిశ్వాస తీర్మానం నెగ్గిందని, ఈ తీర్మానాన్ని కలెక్టర్ కి అందజేస్తానని తదుపరి కార్యాచరణ కలెక్టర్ చూస్తారని డిఆర్ఓ ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూగత మున్సిపల్ కౌన్సిల్ ప్రజా పరిపాలనను గాలికి వదలి తమ స్వంత ప్రయోజనాలు చూసుకుని, అభివృద్ధి చేయలేదని, త్వరలో మా కూటమి కౌన్సిల్ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని పత్రికా ముఖంగా తెలిపారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి....

### బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడుజనుమాల నాగయ్య



ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు జనుమాల నాగయ్య గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా జనుమాల నాగయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్య అనేది వ్యాపారంగా మారిందని,అదిక ఫీజుల వలన పేదవారికి విద్య అందే అవకాశాలు తక్కువయ్యాయని తెలిపారు.. నాణ్యమైన విద్యను అందించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు..ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల ప్రకారం ఫీజులు వసూలు చేయాలని కోరారు..అలా చేయని పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలల్లో నిర్దిష్టమైన ఫీజుల పట్టికను ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలనితెలిపారు..విద్యాశాఖ అధికారులు ఫీజుల అధిక దోపిడిని అరికట్టాలని కోరారు

## కేంద్ర సహాయమంత్రి నీ కలిసిన కాయం హరినాథ్ రెడ్డి,,

ప్రజా భూమి,రామచంద్రపురం



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బిజెపి జిల్లా కార్యదర్శి ఖాయం హరినాథ్ రెడ్డి బుధవారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. దేశ రక్షణలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటాలని వారికి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనతోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,రామచంద్రాపురం



చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, మురికి నీటి కాలువలు, కల్పించడంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. బుధవారం రామచంద్రాపురం మండలంలో సిమెంట్ రోడ్లు, తాగునీటి ట్యాంకు, పైప్ లైన్లను ఆయన ప్రారంభించారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నానికి స్థానిక టిడిపి నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నానన్నారు. సి రామాపురం పంచాయతీ, కోదండ రామాపురంలో పల్లె పండుగ కార్యక్రమంలో రూ. 10 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. చంద్రగిరిలో ద్వారకా నగర్, బీడీ కాలనీ వాసులకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ పైప్లైన్ ప్రారంభోత్సవం చేశారు. చంద్రగిరి గ్రామపంచాయతీలో మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 తో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశల కష్టపడుతున్నారని అన్నారు. తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ శాసనసభ్యులు పులివర్తి నాని అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులను సమన్వయం చేసి రాజీలేని పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందజేసి ఇది మంచి ప్రభుత్వం గా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెడతామన్నారు. అనంతరం చంద్రగిరిలో జడ్పిటిసి చిలుకూరి యుగంధర్ రెడ్డి ఇంట్లో తేనీటి విందును కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకులు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి డి ఎం ఎస్ చైర్మన్ వి సుబ్రహ్మణ్యం నాయుడు, ఏఎంసీ చైర్మన్ గౌస్ బాషా, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, మేకల తిరుమలరెడ్డి, ఎన్ చిన్నబాబు, కే నరసింహారెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, మునిశేఖర్ రాయల్, పిపాసి, ఏజిపల్లి బాలకృష్ణ, కె ముని రామిరెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్ములు, కె ధనుంజయ రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి, తహసిల్దార్ కే వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరమ్మ, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి. ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై ఉపేందర్ రెడ్డి, ఏ ఈ సురేంద్రబాబు, మండల స్థాయి అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లకీలో మోహినీ అవతారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

ప్రజా భూమి, రామచంద్రపురం





తిరుమల తిరుపతి అనుబంధాలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 8 గం.లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు పల్లకీలో మోహినీ అవతారోత్సవంలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 – 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.30 – 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ జరిగింది. వాహన సేవలో డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## చంద్రగిరి అభివృద్ధికి సహకరించండి...!

### 3 కోట్లతో చేసిన పనులుకు శిలాఫలకాని ఆవిష్కరించిన :ఎమ్మెల్యే పులివర్తి నాని..

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి పట్టణంలో త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని వెంటనే స్పందించి ఓవర్ హెడ్ ట్యాంక్ తో ప్రజలకు త్రాగునీరు అందించి, సుమారు మూడు కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం చంద్రగిరి అభివృద్ధి లో భాగంగా బీడీ కాలనీ ద్వారకా నగర్ లో ఓవర్ హెడ్ ట్యాంక్ పై లైన్లకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ముందుగా చంద్రగిరి వచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి డిసి ఎంఎస్ చైర్మన్ పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్. గౌస్ బాషా, మండల అధ్యక్షులు ముండ్లూరి బాలకృష్ణమూర్తి నాయుడు, పట్టణ అధ్యక్షులు సక్కూరు ధనంజయ రెడ్డి, కూటమి నాయకులు, ప్రభుత్వాధికారులు ఘన స్వాగతం పలికారు. కాంట్రాక్టర్లను చేసిన పనులు నాణ్యతను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించండి పిలుపునిచ్చారు.

**మహాప్రస్థానం గోవిందధామంను సందర్శించిన ఎమ్మెల్యే...!**



చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న మహాప్రస్థానం గోవిందా ధామం పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని ఫోటో నాయకులతో కలిసి సందర్శించి పనుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం చంద్రగిరిలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించిందికై ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, తహశీల్దారు శివరామ సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవో వెంకటరత్నం, క్షేత్రస్థాయి అధికారులు, కూటమి నాయకులు, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, సీంగు సుధ, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పాలక మండలి మెంబరు డిష్ గోపి పాల్గొన్నారు.

## ఏరువాక కార్యక్రమం, విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి,, ధర్మవరం




మండల పరిధిలోనిగొట్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన ఏరువాక కార్యక్రమంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ,వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నేలను, పాడి పశువులను, యంత్రాలను పూజించుకునే సాంప్రదాయం మన దేశ వ్యవసాయం యొక్క గొప్పతనాన్ని కొనయాడటంజరిగింది అని తెలిపారు.ఖరీఫ్ 2025 కు సంబంధించి సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం గొట్లూరు గ్రామం సచివాలయం వద్ద ప్రారంభించారు.

ఎస్ ఎం ఏ యం పథకం ద్వారా రైతులకు 50 శాతం రాయితీపై యంత్ర పరికరాలు సరఫరా చేయడం జరిగిందనితెలిపారు. అలాగే భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం కాపాడుకోవలసిందిగా సూచించడం జరిగింది అన్నారు. అలాగే వ్యవసాయంలో రైతు ఉత్పత్తి సంఘాల యొక్క ప్రాముఖ్యతను ఆవశ్యకతను వివరించడం జరిగింది అని తెలిపారు. రైతు కూలీల యొక్క ఆరోగ్యం కాపాడుకోవడానికి , పంట సాగు ఖర్చులు తగ్గించుకోవడానికి సరైన సమయంలో పురుగు మందులు పిచికారి చేసుకోవడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వర్షాలు పుష్కలంగా కురవాలని రైతులకు మంచి జరగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.


ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు , వేరుశనగ సబ్సిడీ వివరాలు తెలియజేయడం జరిగింది అని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ ,ఏపీ సీడ్ డైరెక్టర్ కాటమయ్య, ఆర్డిఓ మహేష్ , డిహెచ్ఓ చంద్రశేఖర్ గ,ఏపీఎంఐపి పిడి సుదర్శన్ ఏడిఏ సనావుల్లా, ఏవోలు ముస్తఫా, రమాదేవి, ఓబిరెడ్డి, రవీంద్ర ,ఎంపీడీవో సాయి సాయి మనోహర్ , మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, బిజెపి మండలాధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ,ఏ ఈ ఓ లు అశ్విని ,మురళి ,ఉపేంద్ర వీహెచ్ ఏలు చరిత్ ,గీతాంజలి, రైతు సేవా కేంద్ర సిబ్బంది మండల నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల బాధలకు పరిష్కారంగా సీఎం సహాయ నిధి ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి,, ధర్మవరం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 6,43,618/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రజల

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ



ఆరోగ్యమే ప్రథమం అనే దృక్పథంతో ముఖ్యమంత్రి అనేక ఆరోగ్య సేవా పథకాలను చేపట్టి రాష్ట్ర ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకొస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడే పేదవారికి తక్షణ సహాయం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నాం, అని మంత్రి అన్నారు. సమాజంలో నిస్సహాయులైన వారికి అండగా నిలబడటమే సుస్థిర పాలన లక్షణమని వివరించిన మంత్రి, ఎవరైనా వైద్య సహాయం అవసరమైతే తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ సహాయ పథకాల ద్వారా మరిన్ని అవసరమైన కుటుంబాలకు సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.తమ ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం ఆదుకోవడం ఎంతో ఊరట కలిగించిందని, ఇటువంటి సంక్షేమ చర్యలు నూతన ఆశలు నూరిపోస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ జగదీష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, గిరిరాజు నగేష్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641,
Cell :9110780469/ 9502116677